నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
శనివారం 21 ఫిబ్రవరి 2026 పేజీలు 8



## సీఎం విజన్‌తో పోలీసు వ్యవస్థ బలోపేతం

### కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

సూర్యప్రతినిధి, ఒంగోలు

గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన పోలీసు వ్యవస్థను ప్రస్తుత కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా బలోపేతం చేస్తోందని కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీలో 2026-27 హోం శాఖ బడ్జెట్‌పై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పోలీసు శాఖకు ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తోందన్నారు. 2025-26 బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా ఉన్న నిధుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు రావడం సీఎం బ్రాండ్ ఇమేజ్ వల్లే సాధ్యమైందని హర్షం వ్యక్తం చేశారు. పోలీసులకు కొత్త వాహనాల కొనుగోలు శుభపరిణామమని పేర్కొంటూ, గతంలో పాత లేదా ప్రైవేట్ వాహనాలతో ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితి మారుతోందన్నారు. అత్యవసర సమయంలో ముందుగా స్పందించాల్సిన పోలీసులకు తగిన సదుపాయాలు కల్పించడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుందని చెప్పారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి జిల్లా లేదా నియోజకవర్గంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఓటీపీ మోసాల ద్వారా టీచర్లు, రిటైర్డ్

మిగతా 6లో

# సీఎం పర్యటనపై మంత్రులు ఫోకస్

- తాడేపల్లిలో అధికారులతో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం సమీక్ష
- పాల్గొన్న జిల్లా మంత్రి స్వామి, కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు, ఇతర అధికారులు

సూర్యప్రతినిధి, ఒంగోలు





ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 25న ప్రకాశం జిల్లాలోని వెలిగొండ ప్రాజెక్టును సందర్శించనున్న నేపథ్యంలో తాడేపల్లిలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నివాసంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామితో పాటు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, బిఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, యర్రగొండపాలెం, దర్శి ఇన్‌ఛార్జిలు ఎరిక్షన్‌బాబు, గొట్టిపాటి లక్ష్మీ, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్ రాజు ప్రాజెక్టు ప్రాంతంలో

మిగతా 6లో

## జనాభా లెక్కల సేకరణలో కలెక్టర్లకు కీలక బాధ్యత

- 2027 జనాభా లెక్కల సేకరణకు సన్నాహాలు
- జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారుల పాత్ర కీలకం
- డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ డాక్టర్ వీవీఎల్ఎన్ శర్మ



8 లో...

## గోవా పర్యటనలో రెండో రోజు కలెక్టర్ బృందం

- అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా సూర్యలంక తీరం
- పర్యాటకులను ఆకర్షించేలా అక్కడ అధికారులతో సమీక్ష
- ఉపాధి అవకాశాలు పెంపొందేలా సమగ్ర కార్యాచరణ



8 లో...

## వైకాపా బతుకంతా ఫేక్

- స్వార్థ రాజకీయాల కోసం దేవున్ని వాడుకోవడం దుర్మార్గం
- నిండు సభలో కలియుగ దైవాన్ని అపవిత్రం చేసి సిగ్గు లేకుండా బుకాయిస్తారా
- బొత్స సత్యనారాయణ అసత్యాలు సిగ్గుచేటు
- మంత్రి డాక్టర్ స్వామి



సూర్యప్రతినిధి, ఒంగోలు

వైసీపీ నేతలకు దేవుడంటే భయం, భక్తి, విశ్వాసం లేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు. శుక్రవారం నాడు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ వైసీపీ నేతలు స్వార్థ రాజకీయాల కోసం దేవున్ని వాడుకోవడం దుర్మార్గం. నిండు సభలో వైసీపీ సభ్యులు చెప్పులేసుకుని వెంకటేశ్వరస్వామి చిత్రపటాలు పట్టుకొని అపవిత్రం చేసి సిగ్గు లేకుండా బుకాయిస్తున్నారు. ఇలా మాట్లాడమని వైసిపి నేతలకు జగనే చెప్పారా? సత్యనారాయణ అని పేరు పెట్టుకున్న బొత్స అసత్యాలు తప్ప సత్యాలు ఏనాడు మాట్లాడరు. వైసీపీ బతుకంతా ఫేక్ మాటలు, ఫేక్ రాజకీయాలే. వైసీపీ నీచ రాజకీయాలన్నీ ఆ వెంకటేశ్వరస్వామి గమనిస్తున్నాడు. వాళ్ళు చేసిన తప్పులకు ఆ దేవుడే తగిన విధంగా శిక్షిస్తాడని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి హెచ్చరించారు.

## వడ్డీతో కలిపి రూ.5 కోట్లు!!

- కార్పొరేషన్‌కు తలనొప్పిగా మార్కెట్ బకాయి వసూళ్లు
- కరోనా నుంచి పేరుకుపోయిన దుకాణాల అద్దె బకాయిలు
- మినహాయింపు ఇస్తారని ఎదురుచూసిన వ్యాపారులు
- అసలు కంటే వడ్డీ అధికంతో వ్యాపారులు లబోదిబో




3 లో...



రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజను శుక్రవారం మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో కలిసిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫారసు మేరకు ఇంకొల్లు మండలం తాటిపర్తి వారిపాలెం గ్రామానికి చెందిన సాల్మన్ రాజుకు అత్యవసర చికిత్స కొరకు ఎల్‌ఓసి ద్వారా రూ: 2,30,456 చెక్కును ఏలూరి క్యాంపు ప్రతినిధులు అందజేశారు. అత్యవసర వైద్యం కోసం సహాయం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఆటలమ్మ వ్యాధిపై అవగాహన సదస్సు

పర్చూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగులపాలెం లోని బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యశాల వైద్యుడు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ శుక్రవారం విద్యార్థినుల కు ఆటలమ్మ. వ్యాధి లక్షణాలు పాటించవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు అనంతరం పాఠశాలలోని 530 విద్యార్థులకు ఆటలమ్మ నివారణ కొరకు హోమియో మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో. నూతలపాడు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ శ్రీనివాసరావు గురుకులం ప్రిన్సిపాల్ విశ్వ రాణి హెచ్ ఎస్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



## గుంతలమయంగా నందిగుంటపాలెం రావూరు రహదారి

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందిగుంటపాలెం రావూరు ప్రధాన రహదారి గుంతల మయంగామారి ఈ మార్గం గుండా పయనించాలంటే నరకయాతనంగా ఉందని వాహనదారులు అంటున్నారు. రహదారిపై పెద్ద పెద్ద గుంటలు ఏర్పడి ఉండడంతో రాత్రి వేళలో ఈ మార్గం గుండా పయనించాలంటే ఎక్కడ ప్రమాదాలు జరుగుతాయో భయంగా ఉందని అంటున్నారు. నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గం గుండా పయనిస్తూ ఉంటాయని ఎటువంటి ప్రమాదాలు సంభవించక ముందే సంబంధిత శాఖ అధికారులు స్పందించి రహదారి మరమత్తులు చేయాలని కోరుతున్నారు.



## ఈ పంట నమోదు చేయించుకోవాలి: ఏవో

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఈ పంట ఈనెల 26వ తేదీ లోపు నమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అందిస్తున్న రాయితీపై పనిముట్లు, పంటల భీమా మరియు నష్టపరిహారం, సబ్సిడీపై ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు పొందాలంటే ఈ పంట నమోదు తో పాటు ఈ కేవైసీ తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు తెలిపారు. శుక్రవారం పల్లపట్ల గ్రామంలో సూపర్ చెక్ ఈ పంట నమోదు అవుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ లోపు ఈ పంట నమోదు ఈ కేవైసీ పూర్తి చేయాలని చెప్పారు. మినుములో బూడిద తెగులు నివారణకు ఎకరానికి మైక్‌లో బుట్టా నిల్ 100 గ్రాములు లేదా 100 గ్రాములు నేటివో 200 లీటర్ల నీటిలో పిచికారి చేయాలని సూచించారు. రైతు సోదరులందరూ సహకరించాలని ఆయన కోరారు. రాయితీపై పురుగుమందులు అందుబాటులలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ గోపి, రైతులు పాల్గొన్నారు.

# పూర్తి కానున్న రూ.1.85 కోట్ల ఆధునీకరణ పనులు



అద్దంకి, మేజర్‌న్యూస్: పనులను పరిశీలించిన విద్యుత్ శాఖ ఈ ఈ. విద్యుత్ శాఖ మంత్రి ఆదేశాలతో రూ. 1.85 కోట్ల వ్యయంతో దేనువకొండ గ్రామంలో పూర్తి కావస్తున్న ఆధునీకరణ పనులను ఆ శాఖ ఈఈ నల్లూరి మస్తాన్ రావు శుక్రవారం పరిశీలించారు. గతంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దేనువకొండ గ్రామ పర్యటనకు వచ్చినప్పుడు గ్రామస్తులు గ్రామంలో విద్యుత్ అంతరాయాలు ఎక్కువగా ఉన్నాయని, లైన్లు పాడైపోయాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి తక్షణమే స్పందించి విద్యుత్ శాఖ అధికారులను అవసరమైన ఆధునీకరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. ఆ మేరకు గ్రామంలోపాత స్తంభాలు మరియు లైన్లు తొలగించి, వాటి స్థానంలో 400 నూతన స్తంభాలు, 4 ట్రాన్స్‌ఫార్మర్లు మరియు నూతన విద్యుత్ లైన్లు ఏర్పాటుచేసి గ్రామానికి 3 ఫేజ్ సౌకర్యం కల్పించడం జరిగింది. 1.25 లక్షల వ్యయంతో పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. దొడ్డవరం సబ్ స్టేషన్ నుండి దేనువకొండ గ్రామశీ వరకు ప్రత్యేక లైన్ ఏర్పాటు కొరకు దొడ్డవరం సబ్ స్టేషన్ నందు11 కే.వీ బే-ఎక్స్టెన్షన్, బ్రేకర్ అమర్చి సబ్ స్టేషన్ నుండి దేనువకొండ గ్రామానికి 60 లక్షల వ్యయంతో 6 కిలో మీటర్ల మేర కొత్త స్తంభాలు మరియు విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయు పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ పనులు పూర్తయితే దేనువకొండ గ్రామానికి రెండు వైపుల నుండి కరెంట్ ఎల్లపుడు అందుబాటులో ఉంటుందన్నారు. మొత్తంగా దేనువకొండ గ్రామానికి విద్యుత్ ఆధునీకరణ పనుల కోసం 1.85 కోట్లు వెచ్చించటం జరిగిందన్నారు.

## రాఘవ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమీపంలో రాఘవ పెట్రోల్ బంకును శుక్రవారం నూతనంగా తిరిగి ప్రారంభించారు. పెట్రోల్ బంకును ప్రారంభించిన స్థానిక రెవెన్యూ తహసిల్దార్ మేక శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అవసరమైన పెట్రోల్,డీజిల్ లను వినియోగదారులకు గం 24 లు అందుబాటులో ఉండే విధంగా బంక్ యాజమాన్యం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. వ్యవసాయ వినియోగ యంత్రాలకు నాణ్యమైన డీజిల్,ద్విచక్ర వాహన దారులకు,కారు, టాక్సీ,లారీ తదితర వాహనాలకు ఎల్లప్పుడూ పెట్రోల్ బంకు అందుబాటులో ఉండే విధంగా యాజమాన్యం చర్యలు చేపట్టుతున్నదని ఆయన తెలిపారు. నూతనంగా ప్రారంభమైన పెట్రోల్ బంకు ప్రతినిధి జంపాని శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో పెట్రోల్ బంక్ లో పనిచేసిన సిబ్బందిని పూర్తిగా ప్రక్షాళన చేసి నూతన వ్యక్తులను పనులకు కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీటీ అనగాని శాంత లక్ష్మి,బంక్ యజమాని జంపాని గౌతమ్ కుమార్ గౌడ్,జిల్లా గౌడ సంఘం సెక్రటరీ చెన్ను శ్రీనివాసరావు,ఉమ్మడి గుంటూ రు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి జంపాని శ్రీనివాస రావు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య దర్శి తూను గుంట్ల సాయిబాబా,అనగాని ఏడుకొం డలు గ్రామ ప్రజలు,వాహన శోధకులు పాల్గొన్నారు.



## ప్రత్యేక పూజలు చేసిన అనగాని శివప్రసాద్

నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిరకాలవారిపాలెం గ్రామంలో శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ శుక్రవారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సాయంగా విరాళం అందజేశారు. కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్ఠ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## రోటరీ ఆధ్వర్యంలో 461వ రక్తదానం

అద్దంకి, మేజర్‌న్యూస్: రక్త హీనత సమస్యతో బాధపడుతున్న అద్దంకి వాసి దగ్గు రమాదేవికి అత్యవసరముగా బి నెగటివ్ రక్తం ఎక్కించవలసినదిగా వైద్యులు సూచించారు. ఆ మేరకు, రోటరీ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్, సింగర కొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకరరావుని ప్రోత్సాహంతో గునుపూడి శాంతన్ రక్తదానం చేశారు. ఇది మురళీ సుధాకరరావు ప్రోత్సహించి చేయించన 461 వ రక్త దానం. ఈ కార్యక్రమములో రోటరీ కార్యదర్శి అలహరి హరి ప్రసాద్, చుండూరి మురళీ సుధాకరరావు పువ్వాడ రామ కోటేశ్వరరావు, గూడా లక్ష్మీ రెడ్డి పాల్గొన్నారు.

## పోటీతత్వంతో ఉన్నతస్థాయికి చేరాలి



నగరం, మేజర్‌న్యూస్: ప్రాథమిక విద్యాభ్యాసం స్థాయి నుంచే విద్యార్థులు పోటీతత్వం అవలంభించుకుని ఉన్నత స్థాయికి చేరాలని మండల పరిధిలోని పూడివాడ శ్రీ అచ్యుత ప్రాథమికోన్నత పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు యల్లాప్రగడ సీతాపతి అన్నారు. శుక్రవారం పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరం, చెరుకు పల్లి మండలాల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థుల కు తరగతి వారీగా తెలుగు పాఠ్య పుస్తకం పరీక్షలు నిర్వహించారు. 6, 7వ తరగతులకు చెందిన గుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల విద్యార్థి కుప్పా అనుశ్రీ (ప్రథమ) స్థానం, ఉల్లిపాలెం ఎజడ్‌పి హైస్కూలు విద్యార్థి ఎ. సాత్విక (ద్వితీయ), నగరం జిల్లా పరిషత్ ఉన్న త పాఠ శాల విద్యార్థి ఎ. నాగలక్ష్మి, కావూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి పి. హేమ వర్షిణిలు సంయుక్తంగా (తృతీయ) స్థానాలను కైవసం చేసికొన్నారు. అలాగే 3,4,5 తరగతు లకు చెందిన కాసానివారిపాలెం ఎంపీపీ పాఠ శాల విద్యార్థి కె. తేజస్వరూప్ (ప్రథమ), జె. భవ్యశ్రీ (ద్వితీయ), సిరిపూడి, దాసరిపాలెం ఎం పీపీ పాఠశాలల విద్యార్థులు సంయుక్తంగా పి. కావ్య, ఎం. సౌమ్యశ్రీ (తృతీయ) స్థానంలో నిలి చారు. విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠ శాల కరస్పాండెంట్ యల్లా ప్రగడ శ్యామ సుందరం, ప్రధానోపా ధ్యాయులు జ్యోత్స్న, కార్యక్రమ నిర్వాహకులు పి. శేషు బా బు, ఉపాధ్యాయులు గాయత్రి, వీర్లంకమ్మ, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సబ్ జైలును సందర్శించిన జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని సబ్ జైల్‌ను గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలులో ఉన్న ఖైదీలతో మాట్లాడుతూ ఆవేశంలో చేసిన తప్పులకు శిక్షను అనుభవించాల్సి వస్తుందని, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినప్పుడు మార్పు రావడం కోసం జైలులో ఉంచుతారని, జైలు జీవితం అనుభవించిన తర్వాత మంచి పౌరులుగా మారి కుటుంబ సభ్యులను జాగ్రత్తగా చూసుకోవాలని హితవు పలికారు. ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బును తాగుడుకు, ఇతర వ్యసనాలకు ఖర్చు చేసి ఒంటిని, ఇంటిని గుల్ల చేసుకోవద్దని అన్నారు. న్యాయవాదిని ఏర్పాటు చేసుకోలేని వారికి ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. ఏవైనా సందేహాలు నివృత్తి చేసుకోవడం కోసం జైలులోని లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా తెలుసుకోవచ్చున్నారు. ఈ సందర్భంగా సబ్ జైలులోని పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరెండెంట్ యూ.లింగారెడ్డి, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉగాదిలోపు నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

కొమరోలు, మేజర్‌న్యూస్: 2.0 హౌసింగ్ లిస్టులో ఉన్న గృహాలబ్ధిదారులందరూ ఉగాది లోపు నిర్మాణాలు పూర్తి చేసుకున్నట్లయితే బిల్లులు పొందే అవకాశం ఉంటుందని గృహ నిర్మాణ శాఖ డిఈ ఖదీర్ బాషా శుక్రవారం మండలంలో పర్యటించిన సందర్భంగా తెలియజేశారు. మండలంలోని రాజుపాలెం గ్రామపంచాయతీలో ఉన్న లేఔట్లను పరిశీలించి అక్కడ బేస్ లెవెల్, లింటల్ లెవెల్,రూఫ్ లెవెల్ ఉన్న భవన నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి వెంటనే ఉగాదిలోపు నిర్మాణాలను పూర్తి చేసుకున్నట్లయితే వారికి రావాల్సిన బిల్లులను సకాలంలో పొందాలని తెలియజేశారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ కృష్ణారెడ్డి, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలు





మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు జాతీయ రహ దారిపై శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు గాయపడ్డారు. హైవే అంబులెన్స్ సిబ్బంది వివరాల ప్రకారం శ్రీకృష్ణ ట్రావెల్స్ కు చెందిన ప్రైవేట్ బస్సు బెంగళూరు నుండి ఖమ్మం వెళుతుంది. స్థానిక రాజుపాలెం సెంటర్ సమీపంలో ఉదయం 5 గంటల ప్రాంతంలో బైక్ పై వెళుతున్న దంపతులను ట్రావెల్స్ బస్సు వెనుక నుండి ఢీ కొట్టింది. ప్రమాదంలో భార్యాభర్తలు ఇద్దరు గాయపడగా చిలకలూరిపేటకు చెందిన హైవే అంబులెన్స్ క్షతగాత్రులు ఇరువురిని మెరుగైన చికిత్స నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఆస్తి కోసం వదినపై హత్యాయత్నం నిందితుడికి ఏడాది జైలు

కారంచేడు మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు పోలీస్ స్టేషన్లో నమోదైన హత్యాయత్నం కేసుకి ఒంగోలు జిల్లా న్యాయస్థానం శుక్రవారం తీర్పు వెలువరించింది.కారంచేడు మండలం దగ్గుబాడు గ్రామానికి చెందిన నాయుడు శ్రీరామమూర్తికి ఆస్తి వివాదాల నేపథ్యంలో తన సొంత వదినపై హత్యాయత్నం చేసిన ఘటనలో కోర్టు ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా జరిమానా విధించింది.ఈ సందర్భంగా కేసు దర్యాప్తులో కృషి చేసిన కారంచేడు ఎస్సై ఖాదర్ భాషను, పీపీ శ్రీన్నారెడ్డి, కోర్టు కానిస్టేబుల్ వై.బాలశంకర్‌లను ఉన్నత అధికారులు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు స్వల్ప గాయాలు

పర్చూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దేవరపల్లి గ్రామం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు స్వల్ప గాయాలయ్యాయి వివరాల్లోకి వెళితే చిలకలూరిపేట వైపు నుండి పర్చూరు వైపు వెళుతున్న కారు దేవరపల్లి గ్రామం వద్ద చిలకలూరిపేట నుండి ఇంకొల్లు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి ఢీకొట్టగా మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న భార్యా భర్తలు స్వల్పంగా గాయపడ్డారు, కారు అదుపుతప్పి డివైడర్ ఢీకొనడంతో ఈప్రమాదం కారు ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. పర్చూరు ఎస్సై సంఘటన స్థలానికి పరిశీలించి గాయపడ్డవారిని అంబులెన్స్‌లో చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా చేశారు. ప్రమాదం పై తదుపరి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

## బస్సును ఢీకొట్టిన కారు



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దోర్నాల నుండి శ్రీశైలం వెళ్లే ఘాట్ రోడ్డు దారిలోని మల్లికార్జున్ నగర్ వద్ద ఆగి ఉన్న ఏపీఎస్ఆర్టీసీ బస్సును మహారాష్ట్రానికి చెందిన కారు ఢీకొనడంతో దెబ్బ తిన్న బస్సు ముందు భాగం. కారులో ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ధ్వంసమైనకారు ముందు బాగం. క్షతగాత్రులను స్థానికులు వెంటనే దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కొంతసేపు వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని విచారించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.



# వడ్డీతో కలిపి రూ.5 కోట్లు!!

- కార్పొరేషన్‌కు తలనొప్పిగా మార్కెట్ బకాయి వసూళ్లు
- కరోనా నుంచి పేరుకుపోయిన దుకాణాల అద్దెలు
- మినహాయింపు ఇస్తారని ఎదురుచూసిన వ్యాపారులు
- అసలు కంటే వడ్డీ అధికంతో వ్యాపారులు లబోదిబో



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలులోని ఊరచెరువులో ఉన్న దామోదర సంజీవయ్య కొత్త కూరగాయల మార్కెట్‌లోని దుకాణాల అద్దె బకాయిల వసూళ్లపై కార్పొరేషన్ సిబ్బంది మీమాంసలో ఉన్నారు. అద్దె బకాయిలు కోట్ల మేర పేరుకుపోవడంతో వసూళ్లు తలనొప్పిగా మారింది. కోవిడ్‌కాలంలో మార్కెట్ అద్దెల నుంచి అప్పటి ప్రభుత్వం మినిహాయింపు ఇస్తుందనే నేపథ్యంలో మూడేళ్లపాటు వ్యాపారులు ఎలాంటి అద్దెలు చెల్లించలేదు. అయితే గత వైసిపి ప్రభుత్వం కోవిడ్ కాలంలో మార్కెట్ అద్దెల నుంచి వ్యాపారులకు ఎలాంటి మినిహాయింపు ఇవ్వలేదు. దీంతో కోవిడ్ మూడేళ్ల కాలంలో చెల్లించాల్సిన అద్దెలు అసలు, వడ్డీ కలిపి ఇప్పుడు వ్యాపారులకు భారంగా మారింది. మరోవైపు కోట్లలో అద్దె బకాయిలు పేరుకుపోయినా వ్యాపారులను అధికారులు ఏమీ అనలేని పరిస్థితులు నెలకొన్నాయి. వ్యాపారుల పరిస్థితిపై సానుభూతి వ్యక్తం చేయడం తప్పా ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నారు. ఆన్‌లైన్‌లో మార్కెట్‌లో మొండి బకాయిలు కోట్లలో నమోదు కావడంతో కార్పొరేషన్ రెవెన్యూ సిబ్బంది అద్దె వసూళ్ల విషయంలో తర్జన భర్జనలు పడుతున్నారు.

**రూ.5కోట్ల మేర బకాయిలు**

కూరగాయల మార్కెట్‌లో మొత్తం 72 హోల్‌సేల్, 134 రిటైల్ షాపులున్నాయి. వీటికి అనుసంధానంగా పూలు, మాసం, చేపల మార్కెట్ లో దుకాణాలు ఉన్నాయి. 2019 నుంచి 2022 వరకు మూడేళ్లపాటు కోవిడ్ కారణంగా వ్యాపారాలు పూర్తిగా నిలిచిపోయాయి. మధ్యలో కొంతకాలం పివిఆర్ బాలుర పాఠశాల ప్రాంగణంలో ఉదయం పూట కొద్దిసేపు వ్యాపారాలు చేసుకు నేందుకు అనుమతులిచ్చినా పెద్దగా వ్యాపారాలు జరగలేదు. ఈక్రమంలో నగరపాలకసంస్థకు చెల్లిం చాల్సిన అద్దె కూడా నిలిచిపోయాయి. మూడేళ్లలో సుమారు రూ.3కోట్లవరకు అద్దెలు నిలిచిపోయినట్లు అంచనా. కోవిడ్ ముగిసిన తరువాత తిరిగి మార్కెట్‌లో వ్యాపారాలు యధావిధిగా కొనసాగడంతో వ్యాపారులు నెలనెలా అద్దెలు చెల్లిస్తూ వస్తున్నారు. అయితే కోవిడ్ కాలంలో చెల్లించాల్సిన సుమారు రూ.3 కోట్ల అద్దె బకాయిలు వడ్డీతో కలిపి రూ.5 కోట్లు మేర పేరుకుపోయినట్టు అధికారులు చెబుతున్నారు. కొంతమంది అసలు మూడేళ్లకు సుమారు రూ.3 లక్షలు అద్దెచెల్లించాల్సి ఉంటే వడ్డీ కూడా అంతే సమానంగా రూ.2 నుంచి రూ.3లక్షలవరకు చేరింది.

**ఆశచూపి మోసం చేసిన వైకాపా**

కోవిడ్ కాలంలో కట్టాల్సిన అద్దెల నుంచి మినహాయింపు ఇస్తారని గత వైసిపి ప్రభుత్వ హయాంలో వ్యాపారులు ఎంతో ఆశగా ఎదురు చూశారు. స్థానిక ప్రజాప్రతినిధులు సైతం అద్దెలు మాఫీ చేయిస్తామని వ్యాపారులకు అనేకసార్లు హామీలిచ్చి ఆశ చూపి కోవిడ్ ముగిసిన తరువాత మార్కెట్ అద్దెల నుంచి ఎలాంటి మినహాయింపు ఇవ్వలేదు. దీంతో వ్యాపారులు కట్టాల్సిన దానికంటే ఇప్పుడు రెట్టింపై కూర్చుంది.అద్దె మినహాయింపు ఉండదని అప్పట్లోనే కచ్చితంగా చెప్పిఉంటే ఇప్పుడింత మొత్తలంలో బకాయిలు ఉండేవి కాదని వ్యాపారులు లబోదిబోమంటున్నారు. గత పాలకులు తమకు ఆశ చూపి మోసం చేశారని వ్యాపారులు వాపోతున్నారు.

**వడ్డీ నుంచి మినహాయింపు ఇవ్వాలి: వ్యాపారులు**

కట్టాల్సిన అసలు, వడ్డీ అంతా కలిపి వ్యాపారులకు భారమైనా కచ్చితంగా కట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఏటా ఆన్‌లైన్‌లో అసలుకు వడ్డీ జమవుతుడంటంతో ఎప్పటికైనా కట్టాల్సిందేనని వ్యాపారులు తలలు పట్టుకుంటున్నారు. కొంత మంది కొద్దికొద్దిగా అద్దె బకాయి చెల్లిస్తూ వస్తున్నా, వడ్డీమీద మరలా వడ్డీ నమోదుతో చిన్నాచితకా వ్యాపారుల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉంది. అద్దె వరకు వాయిదాల పద్ధతిలో చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని, వడ్డీ నుంచి ప్రభుత్వం మినహాయింపు ఇవ్వాలని పలువురు వ్యాపారులు కోరుతున్నారు.

# డ్రైవింగ్ లైసెన్స్ లేకుంటే సీజ్



పామూరు, మేజర్‌న్యూస్: రోడ్డు భద్రతకు భంగం కలిగించే వాహనాలపై కఠినంగా వ్యవహరిస్తామని దర్శి మోటార్ వాహనాల తనిఖీ అధికారి పి. రవికుమార్ అన్నారు. శుక్రవారం పామూరులో తనిఖీ నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని ఐదు ఎలక్ట్రిక్ ఆటోలు సీజ్ చేసి యజమానులపై పెనాల్టీలు విధించారు. ఎంవీఐ రవికుమార్ మాట్లాడుతూ వాహనం నడపడం హక్కు కాదు బాధ్యత. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి. భద్రతా ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఎలక్ట్రిక్ ఆటోల వినియోగం పెరుగుతుండటంతో కొంతమంది మైనర్లు సెల్ ఫోన్లు మాట్లాడుకుంటూ అడ్డదిడ్డంగా డ్రైవ్ చేస్తున్నట్టు గుర్తించామన్నారు. ఇది ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నదని తెలిపారు.వాహనదారులు హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, బీమా పత్రాలు తప్పని సరిగా కలిగి ఉండాలన్నారు.లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే కఠిన శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## పద్యపఠనం విజేతలకు బహుమతులు ప్రదానం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాతృభాషాది నోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశంజిల్లా నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం ఆధ్వర్యంలో ఒంగోలు మండల పరిధిలోని కరవది గ్రామంలో పిఆర్ఆర్‌జెడ్పీ హైస్కూల్ ప్లేస్‌లో బాలబాలికలకు పద్యపఠనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా నరసం అధ్యక్షురాలు పరాంకుశం కృష్ణవేణి మాట్లాడుతూ మన ఆలోచనలకు, భావాలకు మొదటి వేదిక మాతృభాషేనని వ్యక్తిత్వ వికాసానికి బలమైన పునాదిగా సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు మూలాధారం మాతృ భాషేననితెలియజేశారు. ఇతర భాషలను గౌరవించడమే కాక, మన భాషను ప్రేమించి పరిరక్షించాలి. నరసం ప్రధాన కార్యదర్శి రామచంద్రుని లక్ష్మి మాట్లాడుతూ మాతృభాష మన హృదయ స్పందన లాంటిదని దాన్ని ప్రేమించడం, పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ పివిఎన్ రవికుమార్ పాల్గొని పిల్లలకు అభినందనలు తెలియజేశారు.

## దాదిరెడ్డిపల్లిలో అగ్నిప్రమాదం



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు చీమలదిన్నే నాగేశ్వరరావుకు ఆర్థిక నష్టం కలిగింది. మధ్యాహ్నం సమయంలో గ్రామంలోని తన 3 ఎకరాల 47 సెంట్ల విస్తీర్ణంలో ఉన్న పొలం అగ్నిప్రమాదం కారణంగా పూర్తిగా కాలిపోయింది. సర్వే నెంబర్ 176/1 (1.80 సెంట్లు), 176/2 (1.67 సెంట్లు) స్థలంలో జరిగిన ఈ ఘటనలో నాగేశ్వరరావు యొక్క బోరు మోటార్, మోటారు స్టాటర్, 30 పైపులు, ఇతర కీలక పరికరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. పొలం మొత్తం అగ్నితో భస్మమైంది. ఎవరో పొలం మీద నిప్పు వేయడంతో ఈ ప్రమాదం జరిగింది అని అనుమానిస్తున్నారు. నాగేశ్వరరావు వెంటనే రెవిన్యూ అధికారులకు సమాచారం అందించి, విఆర్ఓ షేక్ రసూల్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. విఆర్ఓ షేక్ రసూల్ ఈ విషయాన్ని తాహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లి నష్టపోయిన రైతుకు సత్వర పరిహారం అందించే చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## పోలీస్‌స్టేషన్‌కు సీసీ కెమెరాలు బహుకరణ



చీమకుర్తి, మేజరన్యూస్: నేరాల నియంత్రణలో భాగంగా సిసి కెమెరాల కోసం చీమకుర్తి సి.ఐ. ప్రసాద్ అభినవ భారత్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ నారిశెట్టి భాను ప్రతాప్ ను సంప్రదించగా అందుకు స్పందించిన అభినవ భారత్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ నారిశెట్టి భానుప్రతాప్ చీమకుర్తి పోలీస్ స్టేషన్‌కి రూ.2,10,000లు విలువ కలిగిన అధునాతన 16 జజ కెమెరాలను డొనేట్ చేశారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి సిఐ డి.ప్రసాద్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# శనగ రైతులకు అండగా ప్రభుత్వం: ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మేజర్‌న్యూస్: శనగ రైతులు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుశనగ రైతులకు పిలుపునిచ్చారు. పంట చేతికొచ్చిన వెంటనే సీఎం యాప్‌లో నమోదు చేసుకొని, షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.

**సీఎం యాప్‌లో తప్పనిసరి నమోదు**

ప్రభుత్వం శనగలను మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. రైతులు ముందుగా సీఎం యాప్‌లో నమోదు చేయించుకోవాలని, ఇందుకోసం ఆర్ఎస్కే (రైతు సేవా కేంద్రాలు) వద్ద అధికారులు అందుబాటులో ఉంటారని చెప్పారు. నమోదు ప్రక్రియలో ఎలాం టి ఇబ్బందులు ఉంటే వెంటనే అధికా రులను సంప్రదించాలని సూచించారు. రైతులకు సౌలభ్యం కోసం నియోజ కవర్గం వ్యాప్తంగా కొనుగోలు కేంద్రా లు ఏర్పాటు చేస్తున్నామని రైతుల పేర్లు నమోదు చేసుకున్న తర్వాత ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం రైతులు పంటను కేంద్రాలకు తీసుకురావాలని . రద్దీ లేకుండా, పారదర్శకంగా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శనగ పంటకు మద్దతు ధర పొందాలంటే పంటలు కనీస నాణ్యత ప్రమాణాలు కలిగి ఉండాలని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు.తేమ శాతం నియమిత పరిమితిలో ఉండాలన్నారు.ఈ ప్రమాణాలు పాటిస్తే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు జరుగుతుందని .రైతుల శ్రమకు తగిన ప్రతిఫలం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మార్కెట్‌లో ధరలు మార్పులకు గురైనా, ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తుందని కూటమి ప్రభుత్వంలో రుజువైందన్నారు. గతంలో దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా నల్ల బర్లీ పొగాకును కొనుగోలు చేశామని గుర్తు చేశారు. శనగ రైతులు అందరూ సీఎం యాప్ లో నమోదు చేసుకొని, ప్రభుత్వ మద్దతు ధర ద్వారా లాభం పొందాలని ఎమ్మెల్యే ఏలూరి ఆకాంక్షించారు.

# ఆలయాలను సందర్శించిన కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం మండల కేంద్రంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీ పార్వతీ త్రిపురాంబ సమేత శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయం,శ్రీ మత్ బాలా త్రిపుర సుందరీ దేవి అమ్మవారి ఉభయ ఆలయాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుక్రవారం సందర్శించుకున్నారు. ఎటువంటి హంగు ఆర్భాటాలు లేకుండా సాంప్రదాయ దుస్తులలలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. తొలుతగా శ్రీ పార్వతీ త్రిపురాంబ సమేత శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయానికి చేరుకోగా ఆలయాల కార్యనిర్వహణాధికారి దొంతా అనిల్ కుమార్ నేతృత్వంలో ఆలయ ప్రధాన అర్చకులు దూపాటి విశ్వ నారాయణ శాస్త్రి వేద మంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ పూర్ణ కుంభ స్వాగతం పలికి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ తదుపరి చెరువులో బావిలో వెలసిన మహిమాన్వితమైన కదంబవాసిని శ్రీ మత్ బాలా త్రిపుర సుందరీ దేవి అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ ప్రధాన అర్చకులు దూపాటి పాలంక ప్రసాద్ శర్మ వేద మంత్రాలతో పూర్ణ కుంభ స్వాగతం పలికి ఆలయ ప్రదక్షణ అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఆలయాలలో తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆలయాల అర్చకులు మంత్రోచ్చారణల మధ్య మంత్రి వాసంశెట్టికి శేష వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయాల కార్యనిర్వహణాధికారి దొంతా అనిల్ కుమార్ ,ఆలయాల సిబ్బంది, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అసాన్ ,ఎస్ఐ శివ బసవరాజు ఏర్పాట్లను నిర్వహించారు.

# నేడు ఎమ్మెల్యే ఉగ్ర సారధ్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఈ నెల 21వతేది శని వారం ఉదయం కనిగిరి పట్టణంలో అమరావతి గ్రౌండ్స్ నందు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో జననీ చారిటబుల్ ట్రస్ట్ శంకర్ కంటి ఆసుపత్రి,జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరిరమేష్, ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యనిర్వా హక కార్యదర్శి యన్.సి.మాల కొండయ్య,మండల టిడిపి సీనియర్ నేత మన్నేపల్లి శ్రీనివాసులు తెలిపారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ శని వారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ప్రముఖ కంటివైద్య నిపుణులచే వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శంకర కంటి ఆస్పత్రి నందు కంటి ఆపరేషన్లు చేయిస్తారని కంటి సంబందిత వ్యాధిగ్రస్థులు మండల ప్రజలు ఉచిత కంటి వైద్యశిబిరం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా గతంలో కంటి వైద్యశిబిరంలో ఆపరేషన్ చేయించుకున్న వారికి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి కంటి అద్దాలు పంపిణీ చేస్తారని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యశిబిరం హాజరయ్యేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డు, రేషన్ లేదా ఓటర్, ఆరోగ్యశ్రీ కార్డు జిరాక్స్ తీసుకుని కుటుంబసభ్యుల ఫోన్ నెంబరు తీసుకురావాలని కంటి సంబంధిత వ్యాధిగ్రస్తులకు కంటి వెలుగు అందించడం లక్ష్యంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల ప్రజలు ఉపయోగించుకోవాలని బొబ్బూరిరమేష్, యన్.సి.మాలకొ ండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు మండల ప్రజలకు తెలిపారు.

# ఫుడ్ బాస్కెట్‌తో సామాన్యులకు సైతం సమతుల్య ఆహారం: సింగయ్య




మార్టూరు, మేజర్‌న్యూస్: సామాన్య కుటుంబాలకు సైతం సమతుల పోషకాహారాన్ని అందించటమే లక్ష్యంగా ఫుడ్ బాస్కెట్ పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు డి.ఆర్.డి .ఏ బాపట్ల జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ బత్తిన సింగయ్య అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం గ్రామైక్య సంఘ ప్రతినిధులు, వెలుగు మరియు ప్రకృతి సేద్యపు సిబ్బందితో గత రెండు రోజులుగా నిర్వహించిన అవగాహనా సమావేశంలో ఆమెఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రకృతి సేద్యపు సిబ్బంది మరియు రైతుల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడంతోపాటు సామాన్య పేద కుటుంబాలకు అవసరమైన పోషక విలువలు కలిగిన నిత్యావసర సరుకులను ఇంటింటికీ అందించటమే ఫుడ్ బాస్కెట్ పథకం లక్ష్యమని ఆయన అన్నారు. ఈ పథకాన్ని బాపట్ల జిల్లాలో మార్టూరు మండలం ప్రకాశం జిల్లాలోని అద్దంకి, కొరిశపాడు మండలాలలో మొదటిసారిగా ప్రయోగాత్మకం గా డి.ఆర్.డి.ఏ, వెలుగు మరియు రైతు సాధికార సంస్థల ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నట్లు సింగయ్య తెలిపారు. గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను సేకరించి స్వయం సహాయక సభ్యులకు అందించటం జరుగుతుందని వాటిని వినియోగించుకోవాలని ఆయన అన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్నారులను దృష్టిలో పెట్టుకొని ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నామని ప్రతి ఇంట్లో కిచెన్ గార్డెన్ మరియు న్యూట్రి గార్డెన్ లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యస్థాయిలు మెరుగు పరుచుకోవాలని ఆయన అన్నారు. వెలుగు డి పి ఎం సనిత గ్రూపు సభ్యులకు ఫుడ్ బాస్కెట్ పథకం గురించి అవగాహన కల్పించారు.ప్రకృతి వ్యవసాయ శాఖ ఏ.పీ. డి, జే.మోహన్ మాట్లాడుతూ రసాయనరహిత కూరగాయలు పండించే విధానం గురించి సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం లో మార్టూరు, కొరిశపాడు ఏ.పీ.ఎంలు సురేంద్ర, మాణిక్యరావు, ఎం.టి. ఎల్ రాజశేఖర్, సోనియా, శశికళ, వెలుగు సీసీలు, మండల సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాన్ని ఎంపిక చేసుకోవాలి: ధనిక్ భారత్ డైరెక్టర్ బాలలత



ఇంకొల్లు, మేజర్‌న్యూస్:చిన్నతనం నుండే విద్యార్థులకు స్పష్టమైన లక్ష్యం, క్రమశిక్షణ మరియు నిరంతర శ్రమ అవసరమని ధనిక్ బారత్ విద్యాసంస్థల డైరెక్టర్ బాలలత పేర్కొన్నారు. ధనిక్ భారత్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఇంకొల్లు శుభమస్తు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కెరీర్ కౌన్సిలింగ్ & మోటివేషనల్ ప్రోగ్రామ్‌లో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న పదోతరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు వచ్చేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి విద్యార్థులకు వివరించారు. మరో డైరెక్టర్ అజయ్ విక్రం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన సామర్థ్యాన్ని నమ్ముకుని సరైన దిశలో కృషి చేస్తే మంచివిజయాలు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమానికి ఇంకొల్లులోని ఆదర్శ, నివేదిత, శ్రీ గౌతమీ, ఎం.ఆర్.ఆర్ మరియు సత్యం స్కూల్ చిన్నగంజాం పాఠశాలల నుండి 9, 10 తరగతి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో ధనిక్ భారత్ డైరెక్టర్లు కందిమళ్ళ సాంబశివరావు, అంచా రాంబాబు, తోటకూర విజయభాస్కర్, వివిధ విద్యాసంస్థల ప్రిన్సిపల్స్, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం బాలలత మేడమ్ ను సత్కరించారు.

## నేడు హౌస్ ఓట్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న మంత్రి కందుల



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర పర్యాటక, సంస్కృతిక శాఖ మంత్రి కందులు దుర్గేష్ , బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మండలం పరిధిలోని హైదర్ పేట వద్ద నూతనంగా ఏర్పాటు చేయనున్న హౌస్ బోట్స్ నిర్మాణనికి శనివారం జరిగే శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే ఒక ప్రకటనలు తెలిపారు.



## పిజిఆర్ఎస్ ఫిర్యాదులపై ఆర్డీవో విచారణ

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో నెలకొన్న రెవెన్యూ సమస్యలపై పలువులు జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించిన నేపథ్యంలో శుక్రవారం కనిగిరి ఆర్డీవో జి కేశవర్ధన్ రెడ్డి మండలంలో పర్యటించారు. పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసిన గోకులం గ్రామానికి చెందిన బత్తుల చెన్నమ్మ, రామలింగాపురం గ్రామానికి చెందిన బత్తుల వెంగళరావు, గజ్జల తిరుపతిరెడ్డి, గజ్జల తిరుపాలమ్మలు పిజిఆర్ఎస్‌లో ఇచ్చిన అర్జీలపై విచారించారు. అనంతరం బాలికల వసతి గృహం, లైబ్రరీ, పిఎసి ఎస్ భవనాల నిర్మాణానికి స్థలాలను పరిశీలించారు. వీరి వెంట తాసిల్దార్ వాసు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



## అభయాంజనేయస్వామి శిలావిగ్రహ ప్రతిష్టా మహోత్సవం

వేటపాలెం మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం రామన్నపేట పంచాయితీ పరిధిలోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో శిలా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు ఈ నెల 21, 22 తేదీల్లో వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు.21న ఉదయం ప్రత్యేక పూజలు, యాగశాల కార్యక్రమాలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించనున్నారు. సాయంత్రం ధ్వజారో హణం, వాహనసేవ, గ్రామోత్సవం జరగనుంది.22న ఉదయం వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా శిలావిగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం మహాభిషే కం, అర్చనలు నిర్వహించి మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు అవసరమైన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: విద్యుత్ లైన్ల మరమ్మ త్తులు కారణంగా నేడు పెదగంజాం, కొత్తపాలెం, మూల గాని వారిపాలెం,నీలాయపాలెం,రాజు బంగారుపాలెం గ్రామాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయటం జరుగుతు ందని చిన్నగంజాం ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ అంతరాయానికి ప్రజలు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

# దళారుల చేతిలో మోసపోవొద్దు

**రైతుల వద్ద శనగలు, మినుములు కొనుగోలు**

**జిల్లా సంయుక్త కలెక్టర్ కల్పనా కుమారి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: దళారుల చేతుల్లో మోసపోవద్దు, ఈ-క్రాప్‌లో నమోదు చేయించుకున్న రైతుల వద్ద నుండి శనగలు, మినుములు కొనుగోలు చేయడం జరుగుతోందని జిల్లా సంయుక్త కలెక్టర్ కల్పనా కుమారి తెలిపారు. ప్రభుత్వం ఈ సంవత్సరం శనగలు, మినుములు కొనుగోలు చేయుటకు మార్క్ ఫెడ్‌ను నోడల్ ఏజెన్సీగా గుర్తించి రబీ- 2025-26 శనగలు, మినుములు పంట ఉత్పత్తులను నాఫెడ్ వారి ఆద్వర్యంలో రైతుల వద్ద నుండి శనగలు కనీస మద్దతు ధర 5875 క్వింటాకు మినుములు కనీస మద్దతు ధర రూ 7800 క్వింటాకు కొనుగోలు చేయుటకు అనుమతులు వచ్చాయన్నారు. రబీ 2025-26లో శనగలు, మినుములు పంటను ఈ -క్రాప్ నందు నమోదు చేయించుకున్న రైతుల వద్ద నుంచి పంటను, కొనుగోలు చేయటం జరుగుతుంది. రైతులు 21-02-2026 నుండి వారి రైతు సేవా కేంద్రాల్లో విఏఏ, విహెచ్ఏ, విఎస్ఏ ద్వారా సిఎంఏపిపి నందు పంట వివరాలు నమోదు చేయించుకోవాలని సూచించారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ద్వారా అమ్ముకొని ఎక్కువ లాభ పడాలని పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జేసి కోరారు.

# ప్రాణాల కంటే ప్రయాణం ముఖ్యం కాదు

**రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి**

**నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు**

**జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రాణాలు కంటే ప్రయాణం ముఖ్యం కాదని, రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు సూచించారు. నిబంధనలు పాటిం చని వాహనదారులపై చట్టపర మైన చర్యలు తీసుకోవావడం జరుగుతోందని శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా హెచ్చ రించారు. వాహనదారులు ట్రాక్టర్ల డోర్లు బయటికి తీసి వాటిపై కూలీలను కూర్చో బెట్టుకొని రహదారులపై ప్రయాణించడం వలన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, పగలు, రాత్రి సమయాల్లో కర్రలతో నిండిన ట్రాక్టర్లు రహ దారులపై వెడల్పుగా ప్రయాణించడం వల్ల ఇతర వాహనదారులకు అవగాహన లేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. అదే విధంగా ఆటోల్లో అధిక లోడ్‌తో ప్రయాణికులను తీసుకెళ్లడం, వెనుక డోర్ తీసి ప్రయాణికులను కూర్చోబెట్టడం, డ్రైవర్ పక్కన నియమాలకు విరుద్ధంగా అదనపు వ్యక్తులను కూర్చో బెట్టడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తున్నాయ న్నారు. గూడ్స్ వాహనాల్లో(ట్రక్కు ఆటోలు, ట్రాక్టర్స్) ప్రయాణి కులను తీసుకెళ్లడం కూడా చట్ట విరుద్ధమై, ప్రమాదాలకు కారణమవు తోందన్నారు. రహదారి నియమాలను పాటించ కుండా రాంగ్‌రూట్‌లో ప్రయాణించడం ఇతర వాహన దారుల ప్రాణాలకు ముప్పుగా మారుతుందని హెచ్చరించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలి, వాహనానికి సంబంధించిన పత్రాలు (డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ మొదలైనవి) వెంట ఉంచుకోవాలి. మద్యం సేవించి వాహనం నడపరాదు. ట్రాఫిక్, రోడ్డు నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

# ఒంగోలులో పిఎంజే జ్యువెల్స్ నూతన స్టోర్ ప్రారంభం

**ముఖ్యఅతిథులుగా హాజరైన దామచర్ల నాగసత్యలత**

**సందడి చేసిన బిగ్‌బాస్ ఫేమ్ తనూజ**



ఒంగోలు, మేజర్‌న్యూస్: దక్షిణ భారతదేశంలో అత్యంత విశ్వ సనీయమైన ఆభరణాల బ్రాండ్‌గా ప్రసిద్ధి చెందిన పిఎంజే జ్యువెల్స్ తమ విస్తరణలో భాగంగా శుక్ర వారం ఒంగోలులో నూతన షోరూ మ్‌ను ఘనంగా ప్రారంభించింది. గుంటూరు రోడ్‌లోని అద్దంకి బస్టాండ్ సమీపంలో వ్యూహాత్మ కంగా ఏర్పాటు చేసిన కొత్తస్టోర్ ఈ ప్రాంతంలోని వినియో గదారులకు పెద్దరిటైల్ సెంటర్‌గా, ఆభరణాల షాపింగ్‌కు హాట్ స్పాట్ మారింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా దామచర్ల నాగ సత్యలత, బిగ్ బాస్ ఫేమ్ తనుజ, పిఎంజే జ్యువెల్స్ రాష్ట్ర అధినేత మైదర్ అలీ, క్లస్టర్ మేనేజర్ కందుకూరి అరవింద్ కుమార్, ఒంగోలు స్టోర్ మేనేజర్ రూప్‌కుమార్, సేల్స్ మేనేజర్ వెంకట సురేష్‌తో పాటు పిఎంజే జ్యువెల్స్ ప్రియ కస్టమర్లతో కలిసి హాజరయ్యారు. దామచర్ల నాగ సత్యలత మాట్లాడుతూ ఒంగోలులో పిఎంజే జ్యువెల్స్ వంటి ప్రఖ్యాత బ్రాండ్ తన ఉనికిని విస్తరించడం ఈ ప్రాంతానికి గర్వకారణం. ఈ కొత్త షోరూమ్ స్థానిక ఉపాధి, ఆర్థికవృద్ధికి అవకాశాలను సృష్టిస్తూనే నగరం రిటైల్ ల్యాండ్ స్కేప్‌ను పెంచుతుంది. ఇక్కడ ఇలాంటి ముఖ్యమైన ప్రయత్నానికి, బృందానికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

# పోలేరమ్మ గుడి అభివృద్ధి పనులకు శంకుస్థాపన



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి ఎస్.టీ.కాలనీ ప్రాంగణంలో పోలేరమ్మ గుడి కి బోర్ మరియు గుడి అభివృద్ధి పనులు కు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో చీమకుర్తి టౌన్ టీడీపీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, వాణిజ్య విభాగ అధ్యక్షుడు ఎస్ఎన్ పాడు శిద్దా సుధాకర్, సొసైటీ చైర్మన్ పూనాటి వెంకట్రావు, ఏఎంసీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, 11 వార్డ్ కౌన్సిలర్ గోరంట్ల రామకృష్ణ, మాజీ వైస్ చైర్మన్ కె.గంగాధర్, కట్టా రమణయ్య టిడిపి ఎస్టీసెల్ అధ్యక్షుడు ఏకలవ్య యూత్ అధ్యక్షుడు పాలపర్తి శ్రీకాంత్ పోలేరమ్మ తల్లి టెంపుల్ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు కట్టా యానాదమ్మ ఉపాధ్యక్షులు పేరం నాగయ్య కమిటీ సభ్యులు, పేరం తిరుమల, కట్టా అంజయ్య, దేవరకొండ ఏడుకొండలు, దేవరకొండ వెంకటేశ్వర్లు, దేవరకొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు టీడీపీ నేత శ్రీనివాసవర్మ ఇఫ్తార్ విందు

**శ్రీనివాసవర్మను సత్కరించిన మైనారిటీ సోదరులు**



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మండలంలోని ముస్లిం మైనారిటీ సోదరులకు మండలంలోని చింతపూడు గ్రామానికి చెందిన మండల టిడిపి సీనియర్ నేత,జీవిఆర్ ట్రస్టు నిర్వాహకులు గుంటిమడుగు శ్రీనివాసవర్మ మొదటి శుక్రవారం సందర్భంగా స్థానిక ఆర్ యం యస్ కళ్యాణమండపం నందు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపవాసదీక్షలో ఉన్న మండలంలోని సుమారు 300మందికి పైగా ముస్లింలకు భోజనవసతి కల్పించి కార్యక్రమాన్ని స్థానిక మండల టిడిపి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ సోదరులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన గుంటిమడుగు శ్రీనివాసవర్మను ఇతర ప్రముఖులను ఘనంగా సత్కరించి పవిత్రమైన రంజాన్ మాసంలో మొదటి శుక్రవారం ఇఫ్తార్ విందు చేయడం అభినందనీయమని దాత శ్రీనివాసవర్మకు అల్లా ఆశీస్సులు కలిగి ఉండాలని మండల మైనారిటీల తరపున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో జి.శ్రీనివాసవర్మ ,బొబ్బూరి రమేష్, మన్నేపల్లి శ్రీనివాసులు, టీచర్ రవీంద్ర, చెరుకుపల్లె వెంకటరెడ్డి, బోయళ్ల నారాయణరెడ్డి, ఆర్.వి, మహబూబ్ బాషా, ఖాజా,పలువురు నాయకులు, ముస్లిం మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతకు ప్రాధాన్యత: కమిషనర్

ఒంగోలు కార్పొరేషన్, మేజర్ న్యూస్: నగరంలోని అన్నీ అన్న క్యాంటీన్‌లలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం పలు అన్న క్యాంటీన్‌లను కమిషనర్ పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాజాబాబు, స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌ల సూచలన మేరకు అన్న క్యాంటీన్‌లలో వేడి నీళ్లతో ప్లేట్లను శుభ్రం చేయించే కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. మొదట కొత్తపట్నం బస్టాండ్‌లోని సెంటర్‌లో దీన్ని ఆచరణలోకి తీసుకు రాగా ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. నగరంలోని మిగిలిన అన్న క్యాంటీన్‌లలో కూడా వేడి నీళ్లతో బోజనం ప్లేట్లను శుభ్రం చేయించే విధానాన్ని అమల్లోకి తెచ్చామని కమిషనర్ పేర్కొన్నారు. వేడి నీటితో బోజనం ప్లేట్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని కమిషనర్ స్వయంగా పరిశీలించారు. క్యాంటీన్‌ల నిర్వాహకులకు పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు. అన్న క్యాంటీన్‌లలో పరిశుభ్రతతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందిస్తున్నామని కమిషనర్ ఈసందర్భంగా పేర్కొన్నారు.





# అంగరంగ వైభవంగా శ్రీ జగదాంబ సమేత మార్కండేయస్వామి రథోత్సవం

**రథోత్సవంలో రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యే నారాయణరెడ్డి**





సూర్య ప్రతినిధి, మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ మార్కాపురం పట్టణానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఇంటికి వెళ్లి కాసేపు ముచ్చటించారు. అనంతరం వారి ఇరువురు మొదటిగా సత్య జ్యువెలర్స్ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక అమ్మవారి శాల కమిటీ ఆహ్వానం మేరకు వారు ఇరువురు అమ్మవారి శాలకు విచ్చేసి వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ జగదాంబ సమేత మార్కండేయ స్వామి వారి రథోత్సవంలో పాల్గొన్నారు. ఈ రథోత్సవం కన్నుల పండుగగా సాగింది.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల




## పరిశ్రమలు నిర్మించి అభివృద్ధికి సహకరించాలి

దొనకొండ, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో అత్యంత వెనకబడిన ప్రాంతమైన దొనకొండలో పరిశ్రమలు నిర్మాణం చేసి అభివృద్ధికి బాటలు వేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు తాండవ రంగారావు కంకణాల ఆంజనేయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పారిశ్రామిక కారిడార్ ప్రాంతంలో సిపిఎం బృందం పర్యటించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయిన తరువాత దొనకొండను పారిశ్రామిక కారిడార్‌గా అభివృద్ధి చేస్తామని పేపర్ ప్రకటనలు ఇవ్వడం తప్ప ఇప్పటికి ఒక్క పరిశ్రమల నిర్మాణం జరగలేదని విమర్శించారు ఇప్పటికైనా వైనుకబడిన దొనకొండ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలనీ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు చిరుపల్లి అంజయ్య, కుందుర్తి చిన్న నరసింహులు, కొండ ఫ్రాన్సిస్, కర్నా కృష్ణ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు మోడీ చిత్రపటాలు అందజేత



దొనకొండ, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సూచనల మేరకు దొనకొండ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలకు భారత ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటాలను దొనకొండ మండల బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు రొద్ద వెంకట్రావు ప్రకాశం జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి బత్తుల శ్రీనివాసరావు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పోతురాజు వెంకట్రామయ్య, ఓబిసి జిల్లా కార్యవర్గ సభ్యులు దయ్యాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించాలని వినతి



దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్దదోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులుని కలిసి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగింది. జాయింట్ కలెక్టర్‌ని శాలువా పుష్పగుచ్చాలతో సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దదోర్నాల ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## పోదుపు సభ్యులకు జీవనోపాధుల సర్వే

లింగసముద్రం, మేజర్ న్యూస్: లింగముద్రం మండలంలో గత రెండురోజులనుండి పొదుపు సంఘాల సభ్యులకు జీవనోపాధులపైన సర్వేనిర్వహిస్తున్నామని ఎపియం కట్టిపల్లి సింహాద్రి రావు తెలిపారు. శుక్రవారం అన్నెబోయినపల్లి గ్రామంలో జరుగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం సుస్థిర మైన జీవనోపాధి ఏర్పాటు చేయుటకు మండలంలో 983 పొదుపు సంఘాల సభ్యులకు సర్వేనిర్వహిస్తున్నామని ఇప్పటికే బ్యాంకు రుణాల ద్వారా30 కోట్ల రూపాయలకు పైగా రుణాలు అందజేశామన్నారు. జీవనోపాధి పెంపుదల కోసం సూక్ష్మ రుణ ప్రణాళిక లు తయారు చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో సిసి లు మాధవ్,మాదవరావు ,నారాయణమ్మ, సుందరం, అర్చన తదితరులు పోల్గొన్నారు.

## బిజేపి సిద్ధాంతాలను గ్రామస్థాయిలోకి తీసుకెళ్లాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్-2026లో భాగంగా భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం ఒంగోలు నగరంలోని ప్రియదర్శిని లా కాలేజీలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, జిల్లా అధ్యక్షులు సెగ్గెం శ్రీనివాసరావులు పాల్గొని కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు. రాష్ట్ర నాయకులు ఏలూరి రామచంద్రారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ అశోక్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ అమరసింహం, మహిళా మోర్చా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జె. రమాదేవి, పలువురు జిల్లా, మండలనాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కన్వీనర్ జీ. నారాయణ నాయకత్వంలో జిల్లా కో-కన్వీనర్లు లచ్చుంశెట్టి టేగ్ర, కొండిశెట్టి రమణయ్య, శాసనాల సరోజినిలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, మోర్చాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లడంలో ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని నాయకులు తెలిపారు.



## వివాహానికి హాజరైన మంత్రి గొట్టిపాటి రవికుమార్

పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొండమూరు గ్రామంలో ఆలపాటి వెంకటరామయ్య కుమారుడు వివాహం సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరై నూతన వధూవరులు శ్రీకాంత్, భవితలను ఆశీర్వదించారు. నూతన వధూవరులకు మంత్రి గొట్టిపాటి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, సొసైటీ అధ్యక్షులు అల్లం నేని బ్రహ్మానంద స్వామి, గరిమిడి జగన్మోహనరావు , కాటా అంజయ్య పలువురు నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## టాలెంట్ టెస్టులో ఎస్బిఎన్ఆర్ఎం ఉత్తమ ప్రతిభ

కొమరోలు, మేజర్‌న్యూస్: ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా కొమరోలు శివాజీ అసోసియేషన్ చే నిర్వహించబడిన టాలెంట్ టెస్ట్ లో స్థానిక ఎస్బిఎన్ ఆర్ఎం విద్యార్థుల ఉత్తమప్రతిభను కనపరిచి బహుమతులను పొందారు. 2026వ సంవత్సరానికి సంబంధించి కొమరోలు శివాజీ అసోసియేషన్ సిబ్బంది 7వ, 8వ, 9వ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ,1వ,3వ,4వ బహుమతులను ఎస్‌బిఎన్ఆర్ ఎం విద్యార్థులు కైవసం చేసుకున్నారు. గెలుపుపొందిన విజేతలకు నగదు బహు మతిని అందచేశారు. ఈసందర్భంగా స్కూల్‌హెడ్మాస్టర్ సుబ్బారెడ్డి ప్రిన్సిపల్ రేవతి, విద్యాసంస్థల వైస్‌ప్రెసిడెంట్ వెంకటరెడ్డిలువిద్యార్థులను అభినందించారు.

## ఎస్ఐ కోచింగ్‌కు ఆర్థిక సహాయం



చీమకుర్తి, మేజరన్యూస్: మండల పరిధిలోని ఇలపావులూరు గ్రామంలో పులి సుజాత పోలీస్ డిపార్టుమెంటులో ఉద్యోగం కోసం ఎస్.ఐ కోచింగ్‌కి వెళ్ళాలని దాని కొరకు ఆమె వద్ద డబ్బులు లేవని ఆర్ధికముగా ఇబ్బంది పడుతున్నానని చీమకుర్తి పోలీస్ స్టేషన్ సి.ఐ ప్రసాద్‌కు తెలుపగా సి.ఐ., స్పందించి పోలీస్ డిపార్ట్మెంట్ మీద ఆమెకు ఉన్న ఆసక్తి గమనించి అభినవ భారత్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ అయిన నారిశెట్టి భాను ప్రతాప్‌కు చీమకుర్తి సి.ఐ ప్రసాద్ విషయం తెలుపగా అందుకు వెంటనే స్పందించిన అభినవ భారత్ ట్రస్ట్ బోర్డు చైర్మన్నారిశెట్టి భాను ప్రతాప్ సదరు పులి సుజాతకు కోచింగ్ నిమిత్తం మొదట విడతగా రూ.50వేలు ఇచ్చి, ఆమె హాస్టల్ నందు నివాసం ఉండటానికి అయ్యే మరో రూ.50వేలు కుడా తామే భరిస్తామని తెలియచేశారు. రెండు విషయాల మీద వెంటనే స్పందించి సిసి కెమెరాలు, పులి సుజాతకు పోలీస్ కోచింగ్ నిమిత్తం అయ్యే ఖర్చులు అన్ని బరిస్తున్న అభినవ భారత్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ నారిశెట్టి భాను ప్రతాప్ కు పోలీస్ డిపార్టుమెంటు ధన్యవాదాలు తెలియచేశారు.

## ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై ఆంక్షలు ఎత్తివేతపై హర్షం: వీరభద్రాచారి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గ్రామ పంచాయతీలలో 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంలో విధించిన ఆంక్షలు రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయం అభినందనీయమని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వీరభద్రాచారి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఒంగోలులో సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆంక్షలు రద్దు దరిమిలా పంచాయతీల్లో ఆర్థిక సంఘం నిధులతో చేపట్టి, యం బుక్ రికార్డు చేయబడిన అన్ని పనులకు చెల్లింపులు జరుగుతాయన్నారు. బిల్లుల చెల్లింపులో కార్యదర్శులు, డిప్యూటీ ఎంపీడీవో, ఎంపిడిఓలు తామే రాజకీయ నాయకులుగా వ్యవహరిస్తూ సర్పంచులను వేధిస్తున్నారని, ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో గిద్దలూరు, రాచర్ల, కంభం, యర్రగొండపాలెం, పెదారవీడు, దర్శి,మద్దిపాడు, కొరిశపాడు డిప్యూటీ ఎంపీడీవోలు, కార్యదర్శులు ఇదే విధంగా నిర్లక్ష్యం, అవినీతి చర్యలు, పని తీరు మార్చుకోకుంటే మంత్రికి, కమీషనర్ పంచాయితీరాజ్ దృష్టికి లిఖిత పూర్వకంగా తీసుకు రానున్నట్లు వీరభద్రాచారి తెలిపారు.

## సీఎం విజన్‌తో పోలీసు వ్యవస్థ బలోపేతం

**మొదటి పేజీ తరువాయి** ఉద్యోగులు వంటి అమాయకులను లక్ష్యంగా చేసుకుని డబ్బులు దోచుకుంటున్నారని, వీటిని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు అవసరమన్నారు.క్రికెట్ బెట్టింగ్, గంజాయి వంటి సామాజిక సమస్యలపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ (ఈగల్ టీం) కృషితో గంజాయి వినియోగం 90 శాతం తగ్గిందని, మిగిలిన భాగాన్ని కూడా పూర్తిగా నివారించాలని కోరారు.ఫోరెన్సిక్ ల్యాబ్‌ల సంఖ్య పెంచితే కేసుల విచారణ వేగవంతమవుతుందని, డీఎన్ఏ పరిశోధనలో రాష్ట్రానికి నేషనల్ అవార్డు రావడం గర్వకారణమన్నారు. అలాగే డిజాస్టర్ మేనేజ్మెంట్‌లో కమాండ్ కంట్రోల్ సెంటర్, డ్రోన్ల వినియోగం, టెక్నాలజీతో మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఆగస్టు నెలలో నమోదైన 1,065 మిస్సింగ్ కేసుల్లో 670 కేసులను టెక్నాలజీ సహాయంతో ట్రేస్ చేయడం పోలీసుల సామర్థ్యాన్ని చూపిస్తోందన్నారు.జైళ్లలో ఖైదీలకు సైకియాట్రిస్ట్‌ల ద్వారా కౌన్సెలింగ్ ఏర్పాటు చేయాలని సూచిస్తూ, శిక్ష అనుభవించిన వారు సమాజంలో మార్పుతో తిరిగి కలవాలని అన్నారు. జైలు నుంచి వచ్చిన తర్వాత ఘనంగా స్వాగతాలు నిర్వహించడం వంటి చర్యలు తగవని అభిప్రాయపడ్డారు.పోలీసు సిబ్బంది కొరతను దృష్టిలో ఉంచుకుని నాలుగు కొత్త బెటాలియన్లు ఏర్పాటు చేస్తున్నారని, యాక్సిడెంటల్ గ్రూప్ ఇన్సూరెన్స్‌ను రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షలకు పెంచడం అభినందనీయమన్నారు. పెండింగ్‌లో ఉన్నటీఏ, డీఏ బిల్లులు క్లియర్ చేయడం పోలీసుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.దుబాయ్ తరహాలో పోలీసులకు ప్రాధాన్యం ఇస్తే రాష్ట్రంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం అవుతాయని సూచించిన ఆయన, టెక్నాలజీ మరియు ఏఐ వినియోగంతో నేర నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆయన ఆకాంక్షించారు.

## సీఎం పర్యటనపై మంత్రులు ఫోకస్

**మొదటి పేజీ తరువాయి** హెలీప్యాడ్, సభా ప్రాంగణం, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజల సమీకరణ దృష్ట్యా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పెద్దదోర్నాల మండలంలోని కొత్తూరు, గంటవానిపల్లె ప్రాంతాల్లో జరుగుతున్న ఫీడర్ కెనాల్ ఆధునికీకరణ, టన్నెల్ నిర్మాణ పనులను సీఎం ప్రత్యక్షంగా పరిశీలించనున్నారు. పనుల వేగం, నాణ్యతపై సంబంధిత అధికారుల నుంచి వివరాలు తెలుసుకుని, అవసరమైన సూచనలు ఇవ్వనున్నారు. 2026 నాటికి వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నల్లమల సాగర్‌కు కృష్ణా జలాలను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. సీఎం పర్యటనతో పనులకు మరింత వేగం చేకూరుతుందని అధికారులు భావిస్తున్నారు.

## వివాహ వేడుకలో మహీధర్‌రెడ్డి

లింగసముద్రం,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన లింగస ముద్రంలోని పొలిమేర నాగేశ్వరరెడ్డి, రమణమ్మ కుమారుడు డి.ఎస్.పి సుదర్శన్ రెడ్డి వివాహానికి మాజీ మంత్రి కందుకూరు మాజీ శాసనసభ్యులు మాను గుంట మహీదర్ రెడ్డి హాజరయ్యారు. శుక్రవారం లింగసముద్రంలో జరిగిన వివాహ వేడుకల్లో ఆయన పాల్గొని వరుడు సుదర్శన్ రెడ్డిని ఆశీర్వదించారు. సుదర్శన్ రెడ్డి తెలంగాణ లో డీఎస్పీగా ట్రైనింగ్ చేస్తున్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ లో విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాలలో సుదర్శన్ రెడ్డి డీఎస్పీగా ఎంపికయ్యారు. మహీధర్ రెడ్డి వెంట పిచ్చపాటి తిరుపతిరెడ్డి, తదితరులు ఉన్నారు.



# విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను సాధించడానికి కష్టపడాలి





రేపల్లె, మేజర్‌న్యూస్: విద్యార్థులు క్రమశిక్షణ తో ఉండి, ఉన్నతమైన లక్ష్యాలను పెట్టుకుని వాటిని సాధించడానికి కష్టపడాలని రెవెన్యూ డివిజనల్ అధికారిణి యన్. రామలక్ష్మి అన్నారు. శుక్రవారం పేటేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఓ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తోఉండి, ఉన్నతమైన లక్ష్యాల నుపెట్టు కుని వాటిని సాధించ డానికి కష్ట పడలని పాఠశాలకు, తల్లి దండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలని సూచించారు. పట్టణ ఆదర్శ వేదిక కిషోర్ ఆధ్వర్యంలో దాత ల సహాయం తో 10వ తరగతి విద్యార్థులు 105 మందికి పరీక్షలకు ఉపయోగపడే పరీక్షా కిట్ ప్యాడ్, పెన్, స్కేల్, పెన్సిల్, ఎరేసర్ అందజేశారు. పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ఉపాధ్యా యులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో బి.వి మోహన రావు , కె. వెంకటే శ్వర రావు, సాయి కృష్ణ మాచార్యులు, జి.సాంబశివ రావు, నాంచా రయ్య మాస్టర్, కె.ఆనంద రావు, పాఠశాల ప్రధా నోపాధ్యాయులు బాపూజీ, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

చిన్నగంజాం, మేజర్ న్యూస్: ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు సిఫారసు మేరకు చిన్నగంజాం మండలం రాజుబంగారుపాలెం గ్రామానికి చెందిన కుక్కల మొలక మ్మకు అత్యవసర చికిత్స నిమిత్తం ఎల్ఓసి ద్వారా ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి 1,26,870 రూపాయలను క్యాంపు కార్యాలయ ప్రతినిధులు శుక్రవారం అందజేశారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన నగదు అనారోగ్యంతో ఉన్నవారికి ఆర్థిక భరోసాగా నిలుస్తుందని ఈ సందర్భంగా కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.



## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ

మార్టూరు, మేజర్ న్యూస్ : మార్టూరు మండలంలోని ద్రోణాదుల గ్రామంలో పాఠశాలలను మండల విద్యాశాఖా ధికారి ఎంసిహెచ్. వస్రామ్ నాయక్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటిగా హెచ్ ఈ మోడల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాలలో అమలవుతున్న ఎఫ్,ఎల్,ఎన్ విధానాన్ని మరియు సిలబస్ పరిశీలించారు. పాఠశాలలో బాలికలకు అదనపు మరుగుదొడ్డి అవసరతను గుర్తించి, నూతన మరుగుదొడ్డి నిర్మాణము కొరకు ప్రతిపాదనలు పంపామన్నారు. అనంతరం గ్రామంలోని ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు అమలవుతున్న 100 రోజుల ప్రణాళిక తీరును పరిశీలించి, త్వరలో పరీక్షలకు హాజరు కాబోతున్న విద్యార్థులతో మాట్లాడారు. భవిష్యత్తులో ఎన్నో విజయాలు సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించి, ఉజ్వల భవిష్యత్తు ఉన్న మీకు పదో తరగతి పరీక్షలు ఉత్తీర్ణత అనేది ప్రారంభం మాత్రమేనని, మీరు సాధించాలని అనుకుంటే పెద్దఅంశం కాదని, ప్రతి ఒక్క విద్యార్థి మనో ధైర్యంతో పరీక్షలను రాసి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వి.వెంకటస్వామి, జె.పోతురాజు మరియు సిఆర్పి జి.రమేష్ పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి రైతు విభాగం సంయుక్త కార్యదర్శిగా ఇమ్మడిశెట్టి



బాపట్ల, మేజర్‌న్యూస్: వైయస్సార్సీపి రైతు విభాగం సంయుక్త కార్యదర్శిగా ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావును శుక్ర వారం వైయస్సార్సీపి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మే రకు నియ మించినట్లు వైసిపి వర్గాలు తెలిపాయి.

## వైభవంగా పందిటి హరీష్ గృహప్రవేశం



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు పట్టణంలో నూతనంగా నిర్మించిన తెలుగు దేశం పార్టీ కనిగిరి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు పందిటి హరీష్ నూతన గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి,కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ బోర్డు మెంబర్ తటవర్తి వాసులు పందిటి హరీష్ నివాసానికి చేరుకొని వేదమంత్రాల మధ్య నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు తటవర్తి వాసులు పందిటి హరీష్‌కు శుభాభినందనలు తెలియజేసి సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింత ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కోట నరసింహారావు, గురునారాయణ, యెల్చూరి బాలకొండలరావు, సోమిశెట్టి నారాయణ, గోస్టు రామారావు, యాదాల వెంకట సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దలకట్ట నుంచి విజయవాడ, హైదరాబాద్ బస్సులు నడపాలని వినతి



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా, యర్రగొండపాలెం నియోజకవర్గం పెద్దారవీడు మండలం మద్దలకట్ట గ్రామము లోఇటీవల హైవే రోడ్డు వేశారు. దోర్నాల నుండి విజయవాడ, హైదరాబాద్ వెళ్లే ఏపీఎస్ ఆర్టీసీ బస్సులు మద్దలకట్ట గ్రామంలోనికి రాకుండా హైవే రోడ్డులో వెళుతున్నాయని మద్దలకట్ట గ్రామప్రజలు చాలాఇబ్బందులు పడుచున్నాము అని శుక్రవారం మార్కాపురం జిల్లా ఏపీఎస్ ఆర్టీసీడిపో మేనేజర్‌ను కలిసి హైవేలో వెళ్లే బస్సు లను మద్దలకట్ట గ్రామములో నుండి వెళ్లాలని డిపో మేనేజర్‌ను బిజెపి నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకముగా కలిసి వినత పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పెద్దారవీడు మం డలం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బొచ్చు కోటిరెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలి



పర్చూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామ పంచాయతీ ల ఇంటి పన్ను వసూళ్ళను పంచాయతీ కార్యదర్శులు వేగవంతం గా చేయాలని డిప్యూటీ ఎంపీడీవో షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పర్చూరులోని వెలుగు కార్యాలయం సమావేశం హాలులో పంచాయతీ కార్యదర్శుల తో సమీక్ష సమావేశం నిర్వహిం చారు . ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో మాట్లాడుతూ ఫిబ్రవరి నెల ఆఖరులోపు ఇంటి పన్ను వసూళ్లతో పాటు, పంచాయతీకి ఆదాయాన్ని సమకూర్చే నాన్ టాక్స్ లు కూడా నూరు శాతం వసూలు అయ్యే విధంగా చూడా లని ఆదేశించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కూడా నూరు శాతం పూర్తి అయ్యేటట్లు చూడా లని సూచించారు. పి ఫోర్ సర్వే నిర్వహించి మార్గదర్శకులను మొబలైజ్ చేయాలని చెప్పారు . ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అలసత్వం వహించే సిబ్బందిపై అధికారుల ఆదేశాల మేరకు వారిపై చర్యలు చేపడతామని చెప్పారు. పేపర్ లెస్ వర్క్ ఎనెక్సర్ 3 తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామపం చాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన మదన్



రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజ కవర్గంలో వైయస్సార్ పార్టీ బలోపే తానికి ప్రతి కార్యకర్త నిరంతరశ్రీ కృషి చేస్తున్నారని పార్టీ రాష్ట్ర కార్య దర్శి యార్లగడ్డ మదన్ మోహన్ శు క్రవారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి నియోజకవర్గంలో జరుగుతున్న పార్టీ కార్యక్ర మాలపై వివరించారు ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను గ్రామ గ్రామాన ప్రతి ఓటర్ కు తెలియజేయాలని జగన్ సూచి ంచారు ఈ సందర్భంగా మదన్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తూ 2029 సంవత్సరంలో జగన్మోహన్ రెడ్డిని మరొకసారి ముఖ్యమంత్రి చేసేందుకు కృషి చేస్తానని మదన్ తెలిపారు.



## భైరవకోన సన్నిధిలో ముత్యాల నారాయణరెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో శుక్రవారం మండలంలోని అయ్యలూరివారిపల్లె పంచాయతీ ప్రథమపౌరుడు, వైసిపి జిల్లా ప్రధానకార్యదర్శి ముత్యాల నారా యణరెడ్డి(సర్పంచ్) సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా ముత్యాల నారాయణరెడ్డి మిత్రబృందం స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీత్రిముఖ దుర్గభర్గులేశ్వరస్వామి కాలభైరవేశ్వరస్వామి నగరేశ్వరస్వామిలను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు ముత్యాల నారాయణరెడ్డి మిత్రబృందాన్ని దేవస్థానం పట్టువస్త్రాలతో సత్కరించి ఆశీర్వాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల నారాయణరెడ్డి, గూడపురెడ్డి రమణారెడ్డి, పలువురు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో వ్యవసాయ అధికారి



కంభం, మేజర్‌న్యూస్: కంభం వ్యవసాయశాఖ అధికారి షేక్ మహబూ బ్‌ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు. కంభం పట్టణంలో పురుగుల మందుల దుకాణం లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న రవీంద్ర అనే వ్యక్తి వద్ద లంచం డిమాండ్ చేసిన వ్యవసాయ శాఖ అధికారి షేక్ మహమ్మద్‌ను వ్యవసాయ శాఖ అధికారి తన ఇంటిలో రవీంద్ర వద్ద రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు, దాడులు నిర్వహించి పట్టుకున్నారు. తర్వాత వ్యవసాయ శాఖ కార్యాలయానికి తరలించి ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. ప్రస్తుతం కార్యాలయంలో కొనసాగుతున్న ఏసీబీ అధికారుల విచారణ నిర్వహిస్తున్నారు.



## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కదిరి బాబురావు విరాళం

కనిగిరి, మేజర్‌న్యూస్: మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ వైసీపి పరిశీలకులు కదిరి బాబురావును కనిగిరి అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు శుక్రవారం శీలవారిపల్లి గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా కనిగిరి పట్టణంలోని ఒంగోలు బస్టాండ్‌లో నూతనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని తమ వంతు సహాయ సహకారాలు కావాలని కోరారు. ఈ సంధర్భంగా కదిరి బాబురావు అంబేద్క ర్ విగ్రహానికి 1,01,116 రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ సందర్బ ంగా కదిరి బాబురావుకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ప్రజాదర్బార్‌లో 49 వినతులు స్వీకరణ

చీరాల, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశాల మేరకు జరిగింది. ఈ సందర్భంగా పి-ఫోర్ సిబ్బంది, పార్టీ నాయకులు ప్రజల వద్ద నుంచి వినతుల అర్జీలను స్వీకరించారు. మొత్తం 49కు పైగా అర్జీలు వచ్చినట్లు తెలిపారు. వీటిలో ఇంటి నిర్మాణాలు, ఇంటి స్థలాల కోసం 24 అర్జీలు, పింఛన్ల కోసం 21 అర్జీలు, ఇతర సమస్యలపై 4 అర్జీలు వచ్చాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లలిత, పట్టణ అధ్యక్షులు సురేష్, పాపాయపాలెం గ్రామ నాయకుడు పులి వెంకటనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ పింజల శైలజ, కారంపూడి పద్మిని, స్వాతి, నాగలక్ష్మి తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

సూర్య www.suryaa.com
ప్రకాశం PRAKASAM | మార్కాపురం MARKAPURAM | బాపట్ల BAPATLA





# డిజిటల్ విప్లవంలో చంద్రబాబు కీలకం

## కూటమితోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు - జాబ్‌మేళాలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువత ఉజ్వల భవిష్యత్తు కృషి చేస్తున్నారని, టెక్నాలజీతో ప్రజలకు అద్భుతమైన పాలన అందిస్తున్నారని దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం దర్శిలోని శ్రీపొట్టిశ్రీరాములు డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ యువత విద్యా ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా మన కూటమి ప్రభుత్వం 20 నెలల పాలనలో అనేక పరిశ్రమలు, అనేక సాంకేతిక కేంద్రాలను ముందుకు తీసుకువెళుతూ ప్రపంచంలోని దిగ్గజ సంస్థలను రాష్ట్రానికి తీసుకువస్తూ స్వర్ణాంధ్ర సాధనగా ముందుకు వెళుతున్నారని వివరించారు. ప్రపంచంలో అపర కుబేరుడిగా పేరుగాంచిన మైక్రోసాఫ్ట్ ఫౌండర్ ఎయిడ్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన విధానాన్ని టెక్నాలజీని దూరదృష్టిని ప్రశంసించడం రాష్ట్రానికి గర్వకారణం అన్నారు. ఈ జాబ్‌మేళా ద్వారా కొంత ఈ ప్రాంతంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయని ఆనందం వ్యక్తం చేశారు. కేవలం తెలుగుదేశం ప్రభుత్వంలో మాత్రమే ఇప్పటికీ లక్షన్నర టీచర్ పోస్టులను భర్తీ చేసిన ప్రజాపాలన అందించిన చరిత్ర తెలుగుదేశం పార్టీదని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి ఎజెండాగా ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా నా ప్రయాణం సాగుతుందని, మన కూటమిని ఆదరించి, యువత చెడు మార్గాలకు దూరంగా, ఉపాధి, విద్య వైపు పయనించాలని డాక్టర్ లక్ష్మి పిలుపునిచ్చారు.

# అందుబాటులో 7443 మెట్రిక్ టన్నుల యూరియా: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల



బాపట్ల జిల్లాలో రబీ సీజన్‌కు సంబంధించి 7443 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రబీ సీజనుకు సంబంధించి 7443 మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. రబీ సీజన్‌కు సంబంధించి శుక్రవారం నుండి రాబోయే 21 రోజులకుగాను 7443 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో 1345 మెట్రిక్ టన్నులు, రైతు సేవ కేంద్రాలలో 705 మెట్రిక్ టన్నులు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలలో 136 మెట్రిక్ టన్నులు ప్రైవేట్ రిటైల్ వ్యాపారుల దగ్గర 2300 మెట్రిక్ టన్నులు మార్క్‌ఫెడ్ గోదాములలో 2947 మెట్రిక్ టన్నులు టోకు వ్యాపారుల దగ్గర 184 మెట్రిక్ టన్నులు కంపెనీ గోదాములలో 129 మెట్రిక్ టన్నుల యూరియా మరియు ఎరువులు రైతాంగానికి అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రూ.45 కిలోల యూరియా బస్తా ధర రూ.266.50.యూరియాను ధరకు మించి విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకొనబడుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన కదిరి బ్రదర్స్

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: శుక్రవారం హైదరాబాద్ రమంతాపూర్ ఎస్‌వియం గ్రాండ్ పంక్షన్ హాలులో జరిగిన మండలంలోని వెంగనగుంట గ్రామానికి చెంది హైదరాబాదులో స్థిరపడిన వాకావీరాంజనేయులు శ్రీమతి రత్నమ్మ దంపతుల కుమారుడు వాకావెంకటసురేష్ కుమార్ వెంకటజయశ్రీ వివాహ వేడుకల్లో కదిరి బాబురావు విద్యాసంస్థల ఛైర్మన్ కె.వి.ప్రకాశరావు, సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్ధసారధి పలువురు ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులు సురేష్ జయశ్రీ దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.వి.ప్రకాశరావు, కదిరి పార్ధసారధి, ఇరగని చలపతిరావు, వాకా బ్రదర్స్, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

# జనాభా లెక్కల సేకరణలో కలెక్టర్లకు కీలక బాధ్యత

## 2027 జనాభా లెక్కల సేకరణకు సన్నాహాలు - జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారుల పాత్ర కీలకం

## డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ డాక్టర్ వీవీఎల్ఎన్ శర్మ

సూర్యప్రతినిధి, ఒంగోలు



రాబోయే భారత జనాభా గణన - 2027 జనాభా లెక్కల సేకరణను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులైన జిల్లా కలెక్టర్లు కీలకపాత్ర పోషించాలని డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా డా. వీవీఎల్ఎన్ శర్మ సూచించారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. 2027లో నిర్వహించనున్న జనాభా గణన దేశంలో 16వది కాగా, స్వాతంత్ర్యం అనంతరం 8వసారి జరుగుతోందని ఆయన తెలిపారు. ప్రపంచంలోనే పురాతన గణాంక ప్రక్రియల్లో ఇది ఒకటని పేర్కొన్నారు. ఈసారి జనాభా లెక్కల సేకరణను పూర్తిగా డిజిటల్ విధానంలో చేపట్టడం ప్రత్యేకత అని వెల్లడించారు. జనాభా గణన రెండు దశల్లో జరుగుతుందని తెలిపారు. మొదటి దశగా హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్ (హెచ్ఎల్ఓ), రెండో దశగా పాపులేషన్ ఎన్యుమరేషన్ (పీఈ) నిర్వహించనున్నట్లు చెప్పారు. మొబైల్ అప్లికేషన్, వెబ్ పోర్టల్ ద్వారా ప్రజలు స్వయంగా 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' చేసుకునే సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. జనాభా గణన డేటా ప్రణాళికా రూపకల్పన, విధానాల అమలు, వనరుల కేటాయింపులో కీలకమని డా.శర్మ అన్నారు. ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు సమర్థవంతమైన శిక్షణ ఇవ్వడం ద్వారా ఖచ్చితమైన డేటా సేకరణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా కార్యాలయం నుంచి అవసరమైన మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర నోడల్ అధికారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. రావత్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన డిజిటల్ విధానానికి అనుగుణంగా మొబైల్ యాప్, వెబ్ పోర్టల్ సిద్ధం చేసినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు సెన్సస్ ప్రక్రియను ప్రత్యేక బాధ్యతగా తీసుకుని విజయవంతం చేయాలని సూచించారు. రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ జె.నివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు అవసరమైన మార్గదర్శకాలు అందజేసినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, జాయింట్ కలెక్టర్లు, డిఆర్‌ఓలు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గోవా పర్యటనలో రెండో రోజు కలెక్టర్ బృందం

సూర్యప్రతినిధి, బాపట్ల



బాపట్ల తీరాన్ని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ నేతృత్వంలోని బృందం గోవాలో రెండోరోజు అధ్యయన పర్యటన నిర్వహించింది. సముద్రం తీర పరిరక్షణ నిబంధనలు, పర్యావరణ సమతుల్యత, పర్యాటక నిర్వహణ విధానాలపై అక్కడి ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి అమలవుతున్న విధానాలను అవగాహన చేసుకుంది. పర్యటనలో భాగంగా గోవా తీర పరిరక్షణ ప్రాధికార సంస్థ అధికారులను కలిసి వ్యర్థాల నిర్వహణ, మురుగునీటి శుద్ధి, తీర సంరక్షణ చర్యలను పరిశీలించింది. గోవా పర్యాటక ప్రతినిధులతో సమావేశమై సముద్రతీర పర్యాటకంతో పాటు సాహస, సాంస్కృతిక, వారసత్వ ఆధారిత పర్యాటక అభివృద్ధి అవకాశాలను సమీక్షించింది. రవాణా, వసతి, పారిశుధ్య సదుపాయాలను దశల వారీగా మెరుగు పరిస్తే పర్యాటకులను ఆకర్షించవచ్చని అధికారులు సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా బృందం కాండోలిమ్, కలం గూట్, బాగా, మిరామర్, కొల్వా సముద్రతీరం ప్రాంతాలను సందర్శించి మౌలిక సదుపా యాలు, ఆదాయ భాగస్వామ్య విధానంలో నిర్వహణ తీరును పరిశీలించింది. అలాగే చారిత్రక ప్రాధాన్యం గల అగువాడ జైలు మ్యూజియంను దర్శించి పాత కట్టడాలను పర్యాటక ఆకర్షణలుగా అభివృద్ధి చేసిన నమూనాను అధ్యయనం చేసింది.బాపట్ల తీరాభివృద్ధికి అవసరమైన కీలక అంశాలపై సంబంధిత అధికారులకు కలెక్టర్ స్పష్టమైన మార్గనిర్దేశం చేసినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఉపాధి అవకాశాలు పెంపొందేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి, తహశీల్దార్ కె. గోపికృష్ణ, మండల అభివృద్ధి అధికారి ఎం.రాజేష్‌బాబు, జిల్లా పర్యాటక అధికారి షేక్.అలీఅస్గర్ తదితరులు పాల్గొన్నారు.



# తహసీల్దార్ విజయభాస్కర్‌ను కలసిన సర్పంచ్ ఓబులరెడ్డి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా త్రిపురాంతకం మండల కేంద్రానికి ఇటీవల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన యు.విజయభాస్కర్‌ను త్రిపురాంతకం మండలం గొల్లపల్లి గ్రామ సర్పంచ్ ఓబులరెడ్డి వెంకట తిరుమలయ్య శుక్రవారం మర్యాదపూర్వకంగా కలసి శాలువాలతో సత్కరించారు. ప్రధానంగా విద్యార్థుల కుల ఆదాయ తదితర ధృవీకరణ పత్రాలు ఎప్పటికప్పుడు వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. తహశీల్దార్ విజయభాస్కర్ మాట్లాడుతూ సమస్యల్లేని వివాదాలు లేని భూ సమస్యలు ఉన్నవాటిని పరిశీలించటం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు న్యాయ బద్ధమైన రాజ్యాంగా పరమైన అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేస్తానని పేర్కొన్నారు.

# ఇంటి పన్ను నూరు శాతం వసూలు చేయాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఇంటి పన్ను నూరు శాతం వసూలు చేయాలని డి ఎల్ డివో జిల్లా అధికారిణి పి .పద్మ సూచించారు. ఈ సందర్భంగా శుక్రవారం నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో మండలములోని అన్ని పంచాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ఆస్తి, నీటి కులాయి, పొన్నుల వసూలులో సచివాలయ కార్యదర్శులు మరింత వేగవంతం చేయాలన్నారు. నూతనంగా నిర్మించిన గృహాలను గుర్తించి వెంటనే పన్ను వేసేలా చర్యలు తీసుకోవా లన్నారు. మరియు ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రారంభించిన (యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే) సమగ్ర కుటుంబం ఇంటింటి సర్వేలో స్వర్ణ గ్రామ సిబ్బంది పాల్గొని 100 శాతం పూర్తి చేయాలని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి తెలియజేశారు. ఈ సర్వేలో ఎవ్వరు పాల్గొనకపోయినా శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మండలం లోని 15 గ్రామ పంచాయ తీలకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి 100శాతం ఇంటి పన్ను వసూలు చేసిన హరీస్ పేట గ్రామంలో ఉన్న ఇంటి పన్ను వసూలు 100శాతం పూర్తిచేసిన పంచాయతీ కార్యదర్శి జి .మహేష్ ని అధికారులు సత్కరించారు. మిగిలిన పంచాయితీ అభివృద్ధి అధికారులు కూడా ప్రణాళిక బద్ధంగా పనిచేసి నూరు శాతం వసూళ్లకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు కుమార స్వామి, శివకుమార్, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తుకు పునాది

రేపల్లె, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది వంటివని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్)అన్నారు. శుక్రవారం రేపల్లె మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు (ఎస్.టి) 6వ వార్డు (ఎస్.సి) అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారుల విద్యా సమగ్ర అభివృద్ధి కోసం విద్యా సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా జిఎస్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి సమాజం మొత్తం సహకరించాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు. చిన్నారులకు పలకలు, పెన్సిల్స్, బలపాలు, క్రేయాన్స్, టేబుల్స్, కుర్చీలు తదితర అవసరమైన విద్యా సామగ్రిని అందజేశారు. చిన్నారులు ఆనందంగా ఈ సామగ్రిని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎం. సుచిత్ర, సూపర్వైజర్ సి. హెచ్. హిమబిందు, సూపర్వైజర్ టి. రాధికా, అంగన్వాడీ కార్యకర్త శిరీష అంగన్వాడీ సహాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## సామాజిక న్యాయం ద్వారానే దేశ ప్రగతి

కనిగిరి, మేజర్‌న్యూస్: సామాజిక న్యాయ దినోత్సవం పురస్కరించుకొని కనిగిరి పట్టణంలోని పి వి ఆర్ మున్సిపాలిటీ పార్క్ నందు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జడ్జి బి. రూపశ్రీ నేతృత్వంలో మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సామజిక న్యాయంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సామాజిక న్యాయంతోనే దేశ ప్రగతి సాధ్యమని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు, అవకాశాలను ప్రతి పౌరుడు అనుభవించేలా చేయడమే సామాజిక న్యాయ దినోత్సవం ప్రధాన లక్ష్యమని అన్నారు. సామాజిక న్యాయం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని సమాజంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే అది సాధ్యమవుతుందని అన్నారు. న్యాయవాది పాశం పిచ్చయ్య మాట్లాడుతూ సామాజిక న్యాయం అంటే కుల, మత, లింగ, ఆర్థిక, ప్రాంతీయ బేధాలు లేకుండా సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాన హక్కులు, అవకాశాలు మరియు గౌరవం కల్పించడమేనని హక్కుల పై అవగాహన కలిగించారు.కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిషేధంపై న్యాయవిజ్ఞాన సదస్సు



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి తల్లిదండ్రులు పిల్లలకు ప్రభుత్వం నిర్ణయించిన వైస్ ప్రకారమే వివాహాలు జరిపించాలని పారా లీగల్ వాలంటీర్ రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ చెన్ను నాగమల్లేశ్వరరావు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని మోర్లవారిపాలెం గ్రామంలో సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఇచ్చిన వందరోజుల కార్యక్రమంలో భాగంగా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు నిర్మూలనపై ప్రజలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను చదివించాలని కుటుంబ పరిస్థితులను బట్టి చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల వారి ఆరోగ్య పరిస్థితి దెబ్బతింటుందని తెలిపారు. ఈ కార్యక్రమం వేజెండ్ల వారిలంక మాజీ సర్పంచ్ మోర్ల అంజయ్య, పారా లీగల్ వాలంటీర్లు, ఆర్ శ్రీనివాసరావు, సయ్యద్ తాహిర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యాలయ భూమిపూజకు తరలిరావాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు ఈనెల 22 ఆదివారం ఉదయం 10 గంటలకు బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయ శంకుస్థాపన బాపట్ల పార్లమెంటు జిల్లా తెలుగుదేశం పార్టీ పదవీ ప్రమాణ స్వీకారం మహోత్సవం బాపట్లలో కొత్త కంకటపాలెం, (బాపట్ల-చీరాల బైపాస్ రోడ్) డం & డెఫ్ స్కూల్ దగ్గర జరుగును. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు రేపల్లె నియోజకవర్గం నుంచి మండల, నియోజకవర్గ స్థాయి నాయకులు,తెలుగుదేశం పార్టీలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, సీనియర్ నాయకులు ఈనెల 22 న బాపట్లలో జరుగు ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు టిడిపి కమిటీ ఉపాధ్యక్షులు దున్నా జయప్రద, గుర్రం మురహరిరావు,అధికార ప్రతినిధి పిన్నిబోయిన చింతారావు, రేపల్లె పట్టణ టీడీపీ ప్రెసిడెంట్ మేక రామకృష్ణ, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు బొర్రా సూర్యరాజు, ఐటిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ బాబు,పార్టీ నాయకులు నిజాంపట్నం వెంకట ఉమామహేశ్వరరావు పార్టీ కార్యాలయ కార్యదర్శి జివి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పరమౌషధం ప్రాసెసింగ్ ద్వారా రైతులకు ఆదాయం



బాపట్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో మిల్లెట్ల ప్రాసెసింగ్ విలువల ఆధారిత ఉత్పత్తుల ద్వారా వ్యాపార అభివృద్ధి శిక్షణ కార్యక్రమం శుక్రవారం కళాశాలలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పూండ్ల, తుమ్మలపల్లి, గ్రామాలకు చెందిన రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రైతులకు మిల్లెట్ల ప్రాసెసింగ్ సాంకేతికలు విలువలు ఆధారిత ఉత్పత్తుల తయారీ ప్యాకేజింగ్ బ్రాండింగ్ మార్కెటింగ్ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కళాశాల అసోసియేట్ డీన్ డా. స్మిత్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పెరుగుతున్న మధుమేహం రక్తపోటు ఉబకాయం వంటి జీవనశైలి వ్యాధులకు మిల్లెట్ల పరమౌషధం వంటిది ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో మిల్లెట్ల వినియోగం అత్యంత అవసరం ఆరోగ్య చైతన్యం పెరుగుతున్న నేపథ్యంలో మార్కెట్లో మిల్లెట్ ఉత్పత్తులకు విశేష డిమాండ్ ఉందని అన్నారు. రైతులు ఉత్పత్తుల నుండి వ్యాపారవేత్తలుగా మారితేనే నిజమైన ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుంది అని తెలిపారు. డా. రవి బాబు మాట్లాడుతూ కేవలం ముడి ధాన్యం విక్రయించడం ద్వారా రైతులకు పరిమిత లాభాలే వస్తాయని కానీ ప్రాసెసింగ్ విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ద్వారా రెండు నుండి మూడు రెట్లు అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. డా. విష్ణువర్ధన్ మాట్లాడుతూ మిల్లెట్లలో అధిక ఫైబర్ ఐరన్ కాల్షియం మాగ్నిషియం వంటి పోషకాలు సమృద్ధిగా ఉండటం వల్ల జీవనశైలి వ్యాధుల నియంత్రణలో కీలకపాత్ర పోషిస్తాయని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమం పలు విభాగదీపతులు జి రవిబాబు డాక్టర్ కె వి ఎస్ రామ్ రెడ్డి డాక్టర్ కె లావణ్య పాల్గొని విలువైన సమాచారాన్ని రైతులకు అందించారు.



## మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పరిధిలోని ఐలవరం పీఎం శ్రీ జెడ్పీహెచ్ పాఠశాల లో విద్యార్థులకు మాదక ద్రవ్యాలు మరియు పొగాకు వినియోగం నివారణపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎక్సైజ్ సీఐ రెడ్రౌతు దివాకర్,ఎక్సైజ్ ఎస్ఐ రాజశ్రీ,భట్టిప్రోలు పోలీస్ స్టేషన్‌కు చెందిన గంగాధర్ మరియు అనగాని ఏడుకొండలు హాజరై విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, పొగాకు వలన కలిగే ఆరోగ్య సమస్యలు మరియు వాటి నివారణపై అవగాహన కల్పించారు.విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని వారు సూచించారు.ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాచర్ల మోహనరావు ఆధ్వర్యంలో నిర్వహించగా,తాండవ కృష్ణ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థులు మంచి స్పందన పొందారు.



## ఆటోమేషన్ పరికరం గురించి రైతులకు అవగాహన

అద్దంకి, మేజర్‌న్యూస్: ఆటోమేషన్ పరికరం గురించి రైతులకు అవగాహన కల్పించాలని నీటి యజమాన్య సంస్థ ప్రకాశం పీడీ శ్రీనివాసరావు అన్నారు. అద్దంకిలోని వెలుగు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు, ఏజెంట్లకు, సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ రైతులు ఇంటి వద్ద నుంచి ఆటోమేషన్ పరికరం ఉపయోగించి మోటార్ల ద్వారా పంటకు నీరు అందించవచ్చున్నారు. ఈ పరికరం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. డ్రిప్పు సేద్యంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి దీప్తి తదితరులు ఉన్నారు.



## ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహణ

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి ఇష్టంతో చదవడం వల్ల చదివినది జ్ఞానం వల్ల ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆర్డీవో నాగలక్ష్మి అన్నారు శుక్రవారం మండల పరిధిలోని పేటేరు జిల్లా పరిషత్ హై స్కూల్లో పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షల రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష అట్టలు పెన్నులు పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తోఉండి,ఉన్నతమైన లక్ష్యాల నుపెట్టు కుని వాటిని సాధించ డానికి శ్రద్ధ పెట్టి చదవాలని సూచించారు. పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో, బి వి మోహన రావు, కె. వెంకటే శ్వర రావు, సాయి కృష్ణ మాచార్యులు , సాంబశివ రావు, నాంచారయ్య మాస్టర్,. ఆనంద రావు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు పలు ప్రాంతాలలో విద్యుత్తుకు అంతరాయం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పెదపులి వర్రు సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతుందని రేపల్లె విద్యుత్ శాఖ డీఈ శ్యామ సుధాకర్ బాబు శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఉదయం గం 8 ల నుండి మధ్యాహ్నం గం 2:00 ల వరకు పెదపులివర్రు సబ్ స్టేషన్ నందు గల ఆర్ డి ఎస్ ఎస్ పనుల కారణంగా తూర్పు పాలెం,ఓలేరు, గొరిగపూడి,కోళ్ల పాలెం,పెసర్లంక, పెదలంక,చింతమోటు, మరియు పెదపు లివర్రు గ్రామ పరిధిలో విద్యుత్తు కు సరఫరా అంతరాయం ఏర్పడుతుందన్నారు. విద్యుత్ అంతరాయానికి వినియోగ దారు లు సహృదయంతో సహకరించవలసిందిగా ఆయన కోరారు.



## ద్విచక్రవాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలి: ఎస్సై మర్రి వెంకట శివకుమార్

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనదారులు ఇంటి నుండి బయటకు వచ్చేటప్పుడు వాహనానికి సంబంధించిన పత్రాలన్నీ వెంట ఉంచుకోవాలని చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ చెప్పారు. శుక్రవారం ఎన్.హెచ్ 216 టోల్ ప్లాజా వద్ద ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాన్ని నడిపేటువంటి వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,త్రిబుల్ రైడింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనం నడుపరాదన్నారు. వాహనాలు నడిపేటువంటి వారికి తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని హెచ్చరించారు. కారు నడిపేటువంటివారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. ఈ తనిఖీలలో హెల్మెట్ లేని వారిపై చలానాలు విధించారు. పోలీస్ సిబ్బంది, హైవే పెట్రోలింగ్ సిబ్బంది ఎస్సై వెంట ఉన్నారు.



## టి బి వ్యాధిపై అవగాహన

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వేమూరు మండలం జంపని గ్రామంలోని పీఎంశ్రీ జిల్లారిషద్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం టి.బి పై అవగాహన కార్యక్రమము నిర్వహించారు.ఎవరికైన తగ్గకుండా దగ్గు వస్తువున్నచో వైద్యులను సంప్రదించాలని,జంక్ ఫుడ్స్ కు దూరంగా వుండాలని,వీలైనంతవరకు వేడి గా వున్నా వున్నపుడే ఆహారమును తినాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో వేమూరు హెల్త్ డిపార్ట్మెంట్ ప్రతినిధి టి.గాలిబ్,యం. ముత్యాలరావు,డి మాధవి పాల్గొన్నారు.కార్యక్రమానికి పాఠశాలలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయని బి భాగ్యమ్మ అధ్యక్షత వహించారు.



## నిశ్చితార్థ వేడుకలో కదిరి

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన కదిరి రాంబాబు కుమార్తె లక్ష్మి హాసిని, దిండు మాల్యాద్రి కుమారుడు మనోజ్ కుమార్‌ల నిశ్చితార్థ వేడుక శుక్రవారం పామూరులోని సత్యనారాయణ స్వామి కల్యాణమండపంలో జరిగింది. ఈ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే ,విశాఖపట్నం పార్లమెంట్ వైసీపి పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మునగల నారాయణ రెడ్డి, షేక్ బుజ్జి, గోను చంద్రశేఖర్ రెడ్డి, వి.మాల్యాద్రి, కె.శివ, కె.రమణయ్య తదితరులు ఉన్నారు.

## బీసీ గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం లోని మహాత్మ జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో (బాలురు) 2026-27 సంవత్సరానికి (ఎంపీసీ, బైపీసీ, మరియు సిఇసి) ప్రవేశ పరీక్షలకు మరియు 6,7 మరియు 8 తరగతుల బ్యాక్ లాగ్ ఖాళీల భర్తీకి అర్హులైన వారు దరఖాస్తుల చేసుకోవాలని ప్రిన్సిపాల్ వై. నాగమల్లేశ్వరరావు శుక్రవారం తెలిపారు. దరఖాస్తులు చేసుకునే తేది చివరి గడువు మార్చి 4వ తేదీ వరకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. వివరాలకు http://mjpapbcwreis.apcfss.in వెబ్సైట్ నందు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మరియు 98665596 36,7330920743,8985299198 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

## గోన మాధవిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల టౌన్ లోని ప్యాడిసన్ పేట కి చెందిన తాళ్లూరి కోటయ్య ఆయన కుటుంబ సభ్యులు బాపట్ల పట్టణము లోని రీచ్ సేవా సంస్థ అధినేత గోన మాధవి పై దాడి చేసిన ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోందని బహుజన శక్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం రోజన్ బాబు తెలిపారు. సమాజంలో రక్షణ అవసరమైన మహిళలపై ఇలాంటి దాడులు జరగడం అమానుషమని ఘటనపై అగ్రహం వ్యక్తం చేశారు. భర్త లేక ఒంటరిగా జీవిస్తున్న మహిళను లక్ష్యంగా చేసుకుని దాడి చేయడం దారుమన్నారు. మహిళలపై హింసను అరికట్టడంలో స్థానిక వ్యవస్థల వైఫల్యం బయటపడిందన్నారు. బాధితురా లికి తక్షణ వైద్య సహాయం,భద్రత కల్పించాలని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళా రక్షణ చట్టాల ప్రకారం శిక్షార్హమైన నేరం పోలీస్ అధికారులు వెంటనే కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి. ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపి త్వరితగతిన న్యాయం చేయాలన్నారు. మహిళల భద్రత ప్రభుత్వ బాధ్యత ని దాడి చేసిన నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని రోజన్ బాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు తదితరులు పాల్గొని బాధితురాలిని పరామర్శించి బాధితరాలిని హాస్పిటల్ లో దాడి జరిగిన తీరు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు, వీసీకే జిల్లా అధ్యక్షులు రేగులగడ్డ చంద్ర శేఖర్,భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు కొచర్ల వినయ్, నియోజవర్గ ఇంచార్జ్ కొమ్మ తోటి కిరణ్ కుమార్, కాగిత కోటీశ్వరావు, ఆర్యా నవీన్ కుమార్, మేడిద సునీల్ కుమార్ బాధితురాలికి అండగా ఉంటామని న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు డీజిల్ స్థానంలో విద్యుత్తు బస్సులు



బాపట్ల, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణ కిందన ఖర్చు తగ్గించుకోవడం పేరుతో డీజిల్ స్థానంలో మొత్తం విద్యుత్ బస్సులు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం విధానం నిర్ణయం చేసింది ఫలితంగా దేశంలో 56 ఆర్టీసీ డిపోలు కనుమరుగు అయ్యే ప్రమాదం ఉందని అందుకే కేంద్ర ప్రభుత్వం విద్యు త్ బస్సుల విధానంలో మార్పులు చేయాలని విద్యుత్ వస్తువుల కొనుగోలు నిర్వహణ ఆపరేషన్ ఆర్టీసీలకే ఇవ్వాలని విద్యుత్ బస్సుల ప్రోత్సాహం పేరుతో వేరే కంపెనీలకు ఇస్తున్న సభ్యలను ఆర్టీసీలకే ఇవ్వాలని ప్రస్తుతం నిర్వాహన ఖర్చు ఆదాయానికి మధ్య వస్తున్న పెట్టేసాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించాలని ఆర్టీసీ స్టాప్ అండ్ వర్కర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నూతన బస్టాండు ఆవరణలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో డిపో కార్యదర్శి ఎస్ యోగానంద్ జిల్లా సభ్యులు బి తిరుమలరెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి వి శ్రీనివాస రావు సిఐటియు జిల్లా కార్యదర్శి మంజుదార్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి సిఐటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి గంగయ్య పాల్గొన్నారు.



## జాతీయ కుష్టు వ్యాధి క్షయ హెచ్ఐవి నిర్మూలన వైద్య అధికారులకు శిక్షణ

బాపట్ల, మేజర్‌న్యూస్: జాతీయ కుష్టు వ్యాధి,క్షయ నిర్మూలన HIV/AIDS (DISHA) ఆధ్వర్యంలో వైద్యాధికారులు ఫార్మసిస్టల కోసం బాపట్లలోని NGO హోమ్‌లో శుక్రవారం సామర్థ్య-నిర్మాణ శిక్షణా కార్యక్రమాన్ని ఐవీఎూ డాక్టర్ S. విజయమ్మ సందర్శించారు. కార్యక్రమంలో, శిక్షణా సెషన్‌లను వివరంగా సమీక్షించారు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందస్తుగా గుర్తించడం, ఖచ్చితమైన రోగ నిర్ధారణ, సకాలంలో చికిత్స ప్రారంభించడం, టిబి, హెచ్ఐవి రోగులను సమర్థవంతంగా అనుసరించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. రోగుల కుటుంబాలకు సరైన కౌన్సెలింగ్, కళంకం వివక్షత తగ్గింపు అంతరాయం లేకుండా డ్రగ్ సరఫరా. మేడమ్ అప్‌డేట్ రికార్డ్‌లను నిర్వహించడం, రెఫరల్ మెకానిజమ్ లను బలోపేతం చేయడం రోగి ఫలితాలను మెరుగుపరచ డానికి ఆరోగ్య సౌకర్యాలు ఫీల్డ్ సిబ్బంది మధ్య సమన్వ యాన్ని మెరుగుపరచడం వంటి ప్రాముఖ్యతను కూడా తెలి పారు. ఐూయూ డా.సోమ్లానాయక్, ఐమీూ డా.నాగార్జునరావు ఇతర జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొని ప్రసంగించారు.

## బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: విద్యార్థులు ఉన్నత చదువులు చదివి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని టిడిపి నేత అనగాని శివప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని అడవులదీవి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు త్వరలో పరీక్షలు రాసేందుకు విద్యార్థులకు అవసరమైన (ప్యాడ్, పెన్ను, పెన్సిల్, రబ్బర్, స్కేలు,) వస్తువులను టిడిపి సీనియర్ నాయకుడు మోర్ల రాంప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శివప్రసాద్ అందజేశారు. మరియు అడవుల దీవి శివాలయం ఎదురుగా నూతన సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మరియు గుణ్ణం తిప్ప గ్రామానికి చెందిన ఆరేపల్లి సుబ్బారావు ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు మృతి చెందగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సౌరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ లక్ష రూపాయల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, నాయకులు మోర్ల రాంప్రసాద్, ఎంపీటీసీ రాజేష్ ఖన్నా, సొంటి శ్రీనివాసరావు, కూచిపూడి మోహన్ రావు, నల్లపాటి ఎల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను చెల్లించండి గ్రామ అభివృద్ధికి తోడ్పడండి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం గ్రామ పంచాయతీలోని ప్రజలు తమ ఇంటి పన్నును ఈ నెల చివరి తేదీలోపు చెల్లించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రజల తమ ఇంటి పన్నును, కుళాయి పన్ను ఆన్లైన్లో చెల్లించవచ్చున్నారు. పన్ను ద్వారా వచ్చే ఆదాయంతో గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపడతాయన్నారు. మరియు ప్రతి ఇంటి వద్ద తడి పొడి చెత్తను వేరువేరుగా డబ్బాలో ఉంచి పంచాయతీ వాహనాలు మీ ఇంటి ప్రదేశంలో వచ్చినప్పుడు పారిశుద్ధ్య కార్మికులకు అందించాలన్నారు.

## దుగ్గిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కదిరి బాబురావు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో మండల పరిషత్ ఉపా ధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి కుటుంబసభ్యులు నూతనంగా నిర్మించిన గృహప్రవేశం గురువారం జరిగిన శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం పూజల్లో కనిగిరి మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు పాల్గొని దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి కుటుంబసభ్యులకు నూతన గృహప్రవేశం శుభాకాంక్షలు తెలిపి అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో కదిరిబాబురావు, దద్దాల నారా యణ, ముత్యాల నారాయణరెడ్డి, పాలగుళ్ళ మల్లికా ర్జునరెడ్డి, మితికేల గురవయ్య, నియోజ కవర్గ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, అభిమానులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వాహణపై ప్రతిఒక్కరు ప్రత్యేకశ్రద్ధ పెట్టాలని ఎంపీడీఓ యల్.బ్రహ్మయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కె.అగ్రహారం గ్రామంలో శానిటేషన్ పర్యవేక్షించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా పంచాయతీ పరిధిలో ఇంటిపన్ను నూరుశాతం వసూలు చేయాలని ఉమ్మడి కుటుంబసర్వే త్వరితగతిన పూర్తిచేయాలని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడానికి కృషిచేయాలని ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలు సకాలంలో పూర్తిచేసి ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బ్రహ్మయ్య, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

చిన్నగంజాం,మేజర్‌న్యూస్: విద్యుత్తులైన్ల మరమ్మత్తుల కారణంగా నేడు పెదగంజాం, కొత్తపాలెం, మూలగాని వారిపాలెం, నీలాయపాలెం, రాజు బంగారుపాలెం గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని చిన్నగంజాం ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అంతరాయానికి ప్రజలు సహకరించవలసిందిగా ఆయన కోరారు.